

మెయిన్‌లో..

'అన్నవరం'లో ఓ గుత్తేదారుపై దాడిశెట్టి రాజా అనుచరుల దాడి

- దేవస్థానం ఆవరణలో టెండర్ కం బహిరంగ వేలం జరుగుతున్న సమయంలో ఘటన
- ఇరువర్గాలు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు

ఆదివారం ప్రత్యేకం

ఒక ఊరు.. నూరు లాడ్జిలు!





ఆ ఆలయానికి వెళితే వసతికి వెతుక్కోవాల్సిన పనే ఉండదు.. ఆలయం ఎదుట నిలబడి ఎటు చూసినా రూమ్స్ అద్దెకు ఇవ్వబడును అంటూ బోర్డులు దర్శనమిస్తాయి.. ఎందుకంటే అక్కడ ప్రతి ఇల్లూ ఒక అతిథి గృహమే.. ఈ నేపథ్యంలో ఏ ఇంటి తలుపు తట్టినా అతిథిదేవోభవ అంటూ ఆహ్వానిస్తారు.. అదిరే సౌకర్యాలతో ఆతిథ్యం ఇస్తారు.. ఫ్రీగా అనుకునేరు.. అంతా డబ్బులకే.. ఇదెక్కడో కాదండోయ్.. పిఠాపురంలోని శ్రీపాద శ్రీవల్లభుడి ఆలయం చుట్టూ ఉన్న పరిస్థితి.. ఒక 100 వరకూ లాడ్జిలు ఉన్నాయంటే అతిశయోక్తి కాదేమో.. ఇక్కడ కాశీ తరహాలో వసతి సదుపాయాలు ఉంటాయి..

పిఠాపురాన ప్రతి ఇల్లూ వసతిగృహమే

(ఆంధ్రజ్యోతి-పిఠాపురం)

అక్కడ ప్రతి ఇల్లు ఒక వసతి గృహమే. వీధులు, సందులు ఎక్కడ చూసినా 'రూమ్‌లు అద్దెకు ఇవ్వబడును' అంటూ ఇంగ్లీషు, హిందీ, మరాఠీ భాషల్లో బోర్డులు కనిపిస్తాయి. శ్రీపాదుడి ఆలయానికి చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఇప్పటికే 100కిపైగా లాడ్జిలు ఉన్నాయి. మరో 50 వరకూ నిర్మాణంలో ఉన్నాయి. భక్తులకు గదులు అద్దెకు ఇవ్వడం ద్వారా పలువురు ఉపాధి పొందుతున్నారు.కాశీ తరహాలో ఒక ఆలయం చుట్టూ ఇన్ని వసతి సముదాయాలు ఉన్న పరిస్థితి గోదావరి జిల్లాల్లో ఎక్కడా కానరాదు.

శ్రీపాదశ్రీవల్లభుడి భక్తుల రాక..

మరాఠీలు, ఉత్తరాది రాష్ట్రాలు వారు తమ ఇంటి ఇలవేల్పుగా దత్తాత్రేయస్వామి ప్రథమ అవతారమైన శ్రీపాదశ్రీవల్లభుడిని భావిస్తారు. ఈ మేరకు ఆయన జన్మించిన పిఠాపురం పట్టణంలోని శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానానికి ఏటా 20 లక్షల మంది భక్తులు వస్తుంటారు. మహారాష్ట్రతో పాటు కర్నాటక, ఉభయ తెలుగు రాష్ట్రాలు, ఉత్తరాది నుంచి భక్తులు ఇక్కడకు వచ్చి శ్రీపాద శ్రీవల్లభుడిని దర్శించుకుంటారు.

ఇక్కడ కొబ్బరికాయ కొట్టరు..

శ్రీపాదశ్రీవల్లభుడికి కొబ్బరికాయ కొట్టరు. శ్రీపాదుడు కొలువై ఉన్న ఆలయ ప్రాంగణంలోని ఔదంబర వృక్షానికి కొబ్బరికాయలను కట్టి వేలాడతీసి చుట్టూ ప్రదిక్షణలు చేసి కోర్కెలు నెరవేర్చమని వేడుకుంటారు.కోర్కెలు నెరవేరిన తర్వాత మళ్లీ శ్రీపా దశ్రీవల్లభుడిని దర్శించుకుని పూజలు చేస్తారు.

ఏటా గురువారాలు, చిత్తనక్షత్రం వచ్చే రోజులతో పాటు శ్రీపాద శ్రీవల్లభ జయంతి సప్తాహ మహోత్సవాలు, దత్త జయంతి ఉత్సవాలు, విజయదశమి, ఇతర పర్వదినాల సమయాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది.ఈ ఆలయానికి వచ్చే భక్తులు కనిష్ఠంగా మూ డు రోజులు, గరిష్ఠంగా తొమ్మిది రోజులు ఉంటారు. కొందరు ఏటా నెల రోజుల పాటు ఉండి శ్రీపాదశ్రీవల్లభ చరిత్ర, గురుచరిత్ర పారాయణ చేసుకుంటారు.

భక్తనివాసాలుగా..

భక్తుల రద్దీ దృష్ట్యా నివాస గృహాలు లాడ్జిలు, భక్తనివాస్‌లు, వసతి సముదాయాలుగా మారిపోయాయి. ఆలయ వసతి సముదాయాల్లో 70 గదులు ఉన్నాయి. ఇవి పూర్తిగా ఉచితమైనా భక్తుల అవసరాలను తీర్చలేకపోతున్నాయి. ఇప్పుడు ఈ క్షేత్రం చుట్టూ 200 మీటర్ల పరిధిలో 100కిపైగా లాడ్జిలు ఉన్నాయి. ఇవి గాక పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో 15 వరకూ ఉన్నా పర్వదినాల సమయాల్లో రూమ్‌లు సరిపోని పరిస్థితి. సాధారణ రోజుల్లో 12 గంటలకు రూ.వెయ్యి, 24 గంటలకు రూ.1500 నుంచి రూ.2,500 వరకూ అద్దెగా వసూలు చేస్తున్నారు. పర్వదినాల సమయంలో మాత్రం 12 గంటల ప్రాతిపదికన అద్దె రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకూ ఉంటోంది. భక్తులు వసతిని ఆలయ పరిసరాల్లో ఉన్న గృహాల యజమానులు తమ ఆదాయ వనరుగా మార్చుకున్నారు. పలువురు గృహాల యజమానులు వసతి తీసుకునే భక్తులకు ఇష్ట మైన ఆహారాన్ని తయారు చేసి అందిస్తున్నారు. ఆహారంతో కలిసి అద్దెలు వసూలు చేస్తారు.

ఇరుకుగా వీధులు..

ఆలయ పరిసరాల్లో రోడ్లు ఇరుగ్గా ఉంటాయి. ఒక కారు వెళ్తే మరో వాహనం వచ్చేందుకు మార్గం ఉండదు. అటువంటి చోట 100కిపైగా లాడ్జిలు, వసతి సముదాయాలను నిర్మించారు. కొన్ని సందుల్లోకి ద్విచక్ర వాహనాలు మినహా ఆటోలు వెళ్లలేవు. కాశీ తరహాలో ఇక్కడ వీధులు కనిపిస్తాయి. అటువంటి వాతావరణం ఉభయ గోదావరి జిల్లాలోని పిఠాపురంలోని శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానం వద్ద కనిపిస్తోంది. దీనివల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 1500 మందికి పైగా ఉపాధి కలుగుతోందని పలువురు తెలిపారు. ఇక్కడ వసతిగృహాలు, లాడ్జిలకు ఉన్న డిమాండ్‌తో స్థలాల రేట్లు గణనీయంగా పెరిగాయి. ఇక్కడ సెంటు స్థలం ప్రస్తుతం రూ.30 లక్షల నుంచి రూ.50 లక్షల వరకూ ఉంది.కొందరు సినీ ప్రముఖులు ఇక్కడ స్థలాలు కొనుగోలు చేశారు. వారు కొంత పెద్దస్థాయిలో హోటళ్లు నిర్మించాలని భావిస్తున్నట్టు సమాచారం.

- ఏ వీధిలో చూసినా గెస్ట్‌రూమ్‌లు
- లాడ్జిలుగా మారుతున్న నివాసాలు
- ఏ ఇంటికెళ్లినా అద్దెకు రూమ్స్
- శ్రీ పాదుడి ఆలయం వద్ద డిమాండ్
- ఇప్పటికే 100 లాడ్జిలు నిర్వహణ
- నిర్మాణంలో మరో 150
- రోజురోజుకు పెరుగుతున్న భక్తులు
- 1500 మందికి ఉపాధి



భక్తులకు వసతి.. ఎందరికో ఉపాధి



శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానానికి భక్తులు అధికంగా తరలివస్తున్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ పరిసరాల్లో గృహ యజమానులు తమ ఇళ్లనే వసతి సముదాయాలుగా మార్చి అద్దెకు ఇస్తున్నారు. భక్తులకు దగ్గరలో వసతి లభిస్తోంది.

- పెనుగొండ కొండలరావు, విశ్రాంత సాంఘిక సంక్షేమ శాఖాధికారి, పిఠాపురం

టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలి



పిఠాపురంను టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తే భక్తులకు మెరుగైన సౌకర్యాలు,వసతి లభిస్తాయి. ప్రభుత్వం పర్యాటకాభివృద్ధిలో భాగంగా హౌస్ స్టే కల్పిస్తున్న గృహ యజమానులను ప్రోత్సాహించాలి. డిప్యూటీ సీఎం పవన్ చొరవ చూపాలి.

- తోట ఏడుకొండలు, విశ్రాంత అర్బన్ బ్యాంకు ఉద్యోగి, పిఠాపురం

వాహనయోగమే!



- దివ్యాంగుల కోసం మరో పథకం
- అర్హులకు రెట్రోఫిటెడ్ వాహనాలు అందజేయనున్న రాష్ట్ర ప్రభుత్వం
- త్వరలో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించే అవకాశం

6

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..



- రెండోరోజూ కొనసాగిన జాతీయ మహిళా జూనియర్ హాకీ పోటీలు

6

పోటీలో తలపడుతున్న పుదుచ్చేరి- కేరళ జట్ల క్రీడాకారిణులు

ఘనంగా బళ్లారి రాఘవ జయంతి

కాకినాడ క్రైం, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): తెలుగు నాటక రంగ ప్రముఖుడు బళ్లారి రాఘవ జయంతి కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. రాఘవ చిత్రపటానికి ఎస్పీ జి.బిందు మాధవ్ పూలమాలలువేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా రాఘవ కీర్తిని ప్రస్తుతించి తెలుగు నాటక రంగంలోను, న్యాయవాదిగాను ఆయన చేసిన సేవలను, స్ఫూర్తిని కొనియాడారు. కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పీ ఎంజేవీ భాస్కర్‌రావు, ఏఆర్ ఏఎస్పీ శ్రీనివాసరావు, పరిపాలనాధికారి మూర్తి పాల్గొన్నారు.



రాఘవ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ

పరిశ్రమల కేంద్రం అసంపూర్తి నిర్మాణ పనులకు రూ.2కోట్ల మంజూరుకు చర్యలు: కలెక్టర్



జిల్లా పరిశ్రమల కేంద్ర భవన సముదాయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

సర్పవరం జంక్షన్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, పారిశ్రామిక అవసరాలకోసం జిల్లా పరిశ్రమల కేంద్రం ఎంతోగానో ఉపయోగపడుతుందని, అసంపూర్తి నిర్మాణపనులు పూర్తి చేసేందుకు రూ.2కోట్ల మంజూరుకు చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. కాకినాడ రూరల్‌లోని రమణయ్యపేట ఏపీఐఐసీ ఇండస్ట్రియల్‌లో అసంపూర్తిగా నిలిచిపోయిన జిల్లా పరిశ్రమల కేంద్ర సముదాయాన్ని జిల్లా పరిశ్రమలశాఖ జెడ్‌ఎం గణపతి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ అబ్బిరెడ్డి రమణారెడ్డితో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అసంపూర్తి భవన నిర్మాణంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈభవన సముదాయం పూర్తయితే జిల్లా పరిశ్రమల కేంద్రంతోపాటు ఏపీఐఐసీ జోనల్ కార్యాలయాలను ఒకే సముదాయంలోకి తీసుకువచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మెరుగైన సేవలు అందించేందుకు వీలుంటుందన్నారు. అసంపూర్తి నిర్మాణ పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలని, రూ.2కోట్ల నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కాంట్రాక్టర్‌కు బిల్లుల మంజూరులో జాప్యంతో నిర్మాణ పనులు ఆలస్యమైనట్లు అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం ఏపీఐఐసీ కార్యాలయం, సెట్రాజ్ కార్యాలయాలను సందర్శించారు. సెట్రాజ్ సీఈవో కేఎస్వీ కాశీ విశ్వేశ్వరరావు, పరిశ్రమల కేంద్రం డీజీఎం పద్మజాదేవి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయుల ధర్నా



కాకినాడ కలెక్టరేట్‌వద్ద ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

కాకినాడసిటీ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): తమ డిమాండ్లు పరిష్కరించాలని ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం కాకినాడ కలెక్టరేట్‌వద్ద ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని తమ డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేశారు.ఈసందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు, ఫ్యాప్టో రాష్ట్ర చైర్మన్ లంకలపల్లి సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ క్వాంటమ్ కంప్యూటింగ్ గురించి గొప్పగాచెప్పే ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు జరిగి 45రోజులు గడిచినా పొజిషన్ఐడీ ఇవ్వకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో కూటమి అధికారంలో ఉండి కూడా ఏకీకృత సర్వీసు రూల్స్ అమలు కాకపోవడం విచారకరమన్నారు. ఫ్యాప్టో సమర్పించిన 18 డిమాండ్లపై ప్రభుత్వం స్పందించి పరిష్కారం చేయాలని, లేనిపక్షంలో ఛలో విజయవాడ చేపడతామని హెచ్చరించారు. శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి మాట్లాడు తూ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలన్నారు. అనంతరం జేసీకి వినతిపత్రం ఇచ్చారు. జిల్లా ఫ్యాప్టో నాయకులు చేదులూరి సూరిబాబు, మోర్త శ్రీనివాస్, తెలగాని వెంకట్రావు, సుబ్రహ్మణ్యం, కూర్మారావు, చెప్పూరి రవి, లంక జార్జి, ఎస్వీ రమణ, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ రాహుల్‌మీనా

నీటివనరుల ఆక్రమణలు తొలగించాలి

- చెరువులు, కాలువలను పరిరక్షించాలి
- జిల్లా జేసీ రాహుల్‌మీనా

కలెక్టరేట్(కాకినాడ), ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో కబ్జాకు గురైన వివిధశాఖల నీటివనరులు, చెరువులను ఆక్రమణలను తొలగించి పరిరక్షించాలని పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా జేసీ రాహుల్‌మీనా ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్ కోర్టుహాలులో చెరువులు, కాలువలు,డ్రైన్లు, వాగులు వంటి వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగు, సాగునీటి అవసరాల కోసం నిర్దేశించిన నీటి నిల్వ నియంత్రణ వ్యవస్థలను విచ్ఛిన్నం చేసి నీటి కొరతతో పాటు సహజ ప్రవాహాలకు అవరోధాలు కల్గిస్తున్నారన్నారు. దీనివల్ల ముంపు, మురుగు సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల నివారణకు సర్వోన్నత న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాలను పటిష్టంగా అమలు చేయడానికి ప్రభుత్వశాఖల సమన్వయంతో జిల్లా, డివిజన్, మండలస్థాయిలో వాచ్ డాగ్ కమిటీలు ఏర్పాటు చేసిందన్నారు. గత మే నెలలో జరిగిన జిల్లాస్థాయి కమిటీ సూచనల మేరకు రికార్డుల ప్రకారం జిల్లాలో మొత్తం 21,185 ఎకరాల విస్తీర్ణంలో 2670 నీటి వనరులు, చెరువులను గుర్తించారన్నారు. దీనిలో 327 నీటివనరులు, చెరువులకు సంబంధించిన 1548 ఎకరాల విస్తీర్ణం ఆక్రమణకు గురైనట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. ఇప్పటివరకు 2.49 ఎకరాల ఆక్రమణలను తొలగించామన్నారు. మిగిలిన ఆక్రమణలు కూడా త్వరితగతిన తొలగించాలన్నారు. జిల్లాలో అన్ని వాటర్ బాడీల ప్రస్తుత స్థితిగతులపై ఈ కమిటీలు సమగ్ర పరిశీలన చేయాలన్నారు. ఈ నెల 15వతేదీలోపు డివిజన్‌స్థాయిలో రక్షణ కమిటీలు సమావేశాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు, డీపీవో రవికుమార్, పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలి: ఎంఈవో 7

మోము మురిసే

- రైతుల ఖాతాల్లో 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' డబ్బులు జమ
- జిల్లావ్యాప్తంగా 1,50,475మంది ఖాతాల్లోకి రూ.101.97కోట్లు
- రాష్ట్రప్రభుత్వ వాటాగా రూ.5వేలు, కేంద్రం వాటాగా రూ.2వేలు
- మరో సూపర్‌సిక్స్ హామీ నెరవేరడంతో రైతుల మొహంలో ఆనందం



ప్రత్తిపాడులో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు రైతులతో కలిసి ధాన్యాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

(కాకినాడ, ఆంధ్రజ్యోతి)

అన్నదాతల మోములో ఆనందం వెల్లివిరిసింది. పెట్టుబడిసాయం కింద డబ్బులు ఖాతాల్లో జమవడంతో పండగ వాతావరణం తెచ్చింది. రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు రూ.7వేలు చెల్లించడంతో రైతుల ఖాతాల్లోకాసులుగలగలలాడాయి. జిల్లావ్యాప్తంగా 1,50,475మంది రైతుల ఖాతాల్లో శనివారం మధ్యాహ్నానికి రూ.101.97కోట్లు జమయ్యాయి. దీంతో ఎక్కడికక్కడ అన్నదాతలు తమ ఖాతాల్లో పడ్డ డబ్బులు చూసి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రవాటా కింద రూ.5వేలు, కేంద్రం వాటా కింద రూ.2వేలు విడివిడిగా డబ్బులు జమవడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ హామీలో భాగంగా రైతులకు పెట్టుబడి సాయం చెల్లిస్తామన్న చంద్రబాబు హామీ నెరవేర్చినట్లయింది. అన్నదాత సుఖీభవ పథకం కింద డబ్బులు శనివారం జమయిన నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఎమ్మెల్యేలు ఎంపీడీవో కార్యాలయాల్లో లబ్ధిదారులకు చెక్‌లు పంపిణీ చేశారు. పండగ వాతావరణంలో రైతులకు పంపిణీ చేపట్టారు. అన్నదాత సుఖీభవ కింద గత ప్రభుత్వంకంటే మెరుగ్గా ఇచ్చిన హామీని ఇచ్చినట్లు నెరవేర్చడంతో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ చిత్రపటాలకు రైతులు ధాన్యాభిషేకం చేశారు.

పండగే పండగ

రైతుభరోసా పేరుతో గత వైసీపీ ప్రభుత్వం అన్నదాతలను నిలువునా వంచించింది. కేంద్ర వాటాతో కలిపి రూ.13,500 ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. పైగా అప్పట్లో రైతుభరోసా పేరుతో ఇచ్చిన డబ్బులు కూడా వాయిదాలపై వాయిదా వేస్తూ సకాలంలో డబ్బులు ఇవ్వకుండా జగన్ ప్రభుత్వం అన్నదాతలను తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. దీంతో అన్నదాతలు వైసీపీ ప్రభుత్వ తీరుపై ఎక్కడికక్కడ నిలదీసిన పరిస్థితి. ఈ నేపథ్యంలో రైతులకు అండగా ఉండడానికి చంద్రబాబు 2024 ఎన్నికల సమయంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రకటించారు. అర్హులైన ప్రతి రైతుకు పథకం కింద డబ్బులు జమ చేస్తామని హామీఇచ్చారు. దీనికి తగ్గట్లుగానే చంద్రబాబు సీఎం అయిన తర్వాత బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.4,500కోట్లు కేటాయించారు. నిధులు రైతులఖాతాల్లో జమచేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. కానీ కేంద్రం జమచేసే నిధులతో కలిపి అన్నదాతలఖాతాల్లో జమచేస్తే బాగుంటుందని భావించిన ప్రభుత్వం శనివారం కేంద్రం విడుదల చేసిన రూ.2వేలకు, రాష్ట్రప్రభుత్వం రూ.5వేలు కలిపి మొదటి విడతగా రూ.7వేలు జమచేసింది. జిల్లావ్యాప్తంగా 1,50,475మంది రైతుల ఖాతాల్లో రూ.101.97 కోట్లు జమయింది. జిల్లాలో అత్యధికంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో నాలుగు మండలాలకు కలిపి 31,634మంది అన్నదాతలు పథకానికి అర్హత సాధించారు. వీరికి రూ.15.82కోట్లు నిధులు జమయ్యాయి. కాగా పథకం నిధులు రైతుల ఖాతాల్లో జమ చేస్తోన్న నేపథ్యంలో నియోజకవర్గాల్లోని ఆయా ఎంపీడీవో కార్యాలయాల్లో లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యేలు సీఎం సందేశం విన్నారు. రైతులకు సంబంధించి మంజూరైన నమూనా నిధుల చెక్కులను పంపిణీ చేశారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ రైతులతో కలిసి ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు ధాన్యాభిషేకం చేశారు. పెద్దాపురం ఎంపీడీవో కార్యాలయం ఎమ్మెల్యే చినరాజప్ప లబ్ధిదారులతో కలిసి సీఎం బహిరంగసభను ప్రత్యక్ష ప్రసారంలో తిలకించారు. జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతులనెహ్రూ అన్నదాతలను ఉద్దేశించి ప్రసంగించారు. కాకినాడరూరల్ నియోజకవర్గం కరపలో ఎమ్మెల్యే నానాజీ పాల్గొన్నారు. కలెక్టర్ సామర్లకోట మండలం ఉండూరు రైతు సేవాకేంద్రంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లోకి 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' నిధులు: కలెక్టర్




ఉండూరు రైతు సేవా కేంద్రంలో రైతులతో కలిసి సీఎం చంద్రబాబు పాల్గొన్న అన్నదాత సుఖీభవ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకిస్తున్న కలెక్టర్

సామర్లకోట, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతా సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద జిల్లాలో 1,15,203మంది రైతులకు రూ.101.93కోట్ల మేర లబ్ధి చేకూరిందని, రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆర్థిక సహకారాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ షాన్ మోహన్ అన్నారు. సామర్లకోట మండలం ఉండూరు గ్రామ రైతు సేవా కేంద్రంలో శనివారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ మొదటి విడత ప్రారంభోత్సవంలో పాల్గొన్న కలెక్టర్ షాన్‌మోహన్ మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ కీలక సమయంలో ఒకేసారి రూ.7వేలు అందించడం ద్వారా రైతులకు సాగుపనుల్లో భాగంగా విత్తనాలు, ఎరువులు కొనుగోలుకు అప్పులు చేయాల్సిన అవసరంఉండదన్నారు. అంతకుముందు రైతులతో కలిసి అన్నదాత సుఖీభవ ప్రారంభోత్సవంలో సీఎం పాల్గొన్నప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టర్ తిలకించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు బత్సల వెంకటరమణమూర్తి(జెమీ), బత్సల రామారావు పాల్గొన్నారు.

అన్నదాతకు ఆనందం పంచిన సీఎం

-ఆచంట సత్యనారాయణ, రైతు, కరప



కరప(ఆంధ్రజ్యోతి): సూపర్ సిక్స్ హామీల్లోఒకటైన అన్నదాత సుఖీభవ కింద మొదటి విడత నిధులు జమచేసి రైతులకు సీఎం చంద్రబాబు ఆనందాన్ని పంచారు. పెట్టుబడి సాయం కింద అందజేసే ఈ మొత్తంతో రైతులకు మేలు చేకూరుతుంది. రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు.

పెట్టుబడికి సాయం అందుతుంది

-సత్యవేణి, మహిళా రైతు, పెద్దిపాలెం



ప్రత్తిపాడు(ఆంధ్రజ్యోతి): పెద్దిపాలెంలో మాకు ఎకరం కౌలు భూమి ఉంది. ప్రకృతి వ్యవసాయ సాగులో పెట్టుబడి సొమ్ములేక తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం. అప్పులు చేసి కౌలు సొమ్ములు చెల్లించి సాగుచేసినా గిట్టుబాటు లభించేది కాదు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్‌తో రూ.7వేలు జమ చేయడంవల్ల ప్రకృతి వ్యవసాయ సాగు పెట్టుబడి కష్టాలు గట్టెక్కినట్లు అయింది.

మాట తప్పని ప్రభుత్వం

-కొండపల్లి సూర్యనారాయణ, జె.అన్నవరం



ఏలేశ్వరం(ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం నిధులు విడుదల చేయడం చాలా సంతోషం. ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ సొమ్ములు వ్యవసాయ పెట్టుబడికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రభుత్వానికి రైతుల తరఫున కృతజ్ఞతలు.



(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

వాహనయోగమే!

- దివ్యాంగుల కోసం మరో పథకం
- అర్హులకు రెట్రోఫిటెడ్ వాహనాలు అందజేయనున్న రాష్ట్ర ప్రభుత్వం
- త్వరలో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించే అవకాశం

దివ్యాంగులకు కూటమి సర్కారు తీపి కబురు చెప్పనుంది. ఇప్పటికే ఇంధన రాయితీ, శాశ్వత గుర్తింపు కార్డులు అందజేసిన సర్కారు ఈసారి నూరుశాతం రాయితీతో మూడు చక్రాల వాహనాలు(రెట్రోఫిటెడ్ వాహనాలు) అందించేందుకు సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ త్వరలోనే ప్రారంభం కానుంది. అర్హుల జాబితాను తయారు చేసి త్వరితగతిన వాహనాలు అందజేసేందుకు ఇంధన రాయితీ కల్పించిన ప్రభుత్వం మరోసారి రూ.లక్ష విలువైన వాహనాలను ఉచితంగా అందజేస్తారని ప్రకటన వెలువడడంతో దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైసీపీ హయాంలో నిరక్ష్యం

టీడీపీ ప్రభుత్వం 2014-19 మధ్యకాలంలో రెట్రోఫిటెడ్ వాహనాలను అందజేసింది. వైసీపీ ప్రభుత్వం దీన్ని పూర్తిగా నిరక్ష్యం చేసింది. ఐదేళ్ల కాలంలో ఒక్కసారే పంపిణీ చేశారు. దీంతో ఎంతోమంది దివ్యాంగులకు ఈ వాహనయోగం కలగలేదు. ఎక్కడికైనా వెళ్లాలంటే వ్యయప్రయాసలు పడాల్సి వచ్చేది. ఎవరొకరిపై ఆధారపడాల్సి వచ్చేది. ఎన్నికల హామీలో భాగంగా సీఎం చంద్రబాబు పెన్షన్ పెంచడం, ఆ తర్వాత ఇంధన రాయితీ, ఇప్పుడు రూ.లక్ష విలువ చేసే వాహనాలనుఅందించాలనుకోవడం ఆనందంగా ఉందని దివ్యాంగులు చెబుతున్నారు. తమ పనులు తాము చేసుకునే అవకాశం ఉంటుందని అంటున్నారు.

ఇలా చేయాలి

దివ్యాంగులు ఈవాహనాలు పొందాలంటే ఇలా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుతోపాటు వైకల్యం 70శాతం నిర్ధారించే సదరం సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్, పదోతరగతి సర్టిఫికెట్, బ్యాంక్ వివరాలు, ఆధార్, రేషన్‌కార్డులు, వ్యాపారం లేదా ఏదైనా సంస్థలో పనిచేస్తున్నట్టు ధ్రువీకరణ పత్రంతో జిల్లాలోని వయోవృద్ధులు,విభిన్న ప్రతిభావంతులశాఖ కార్యాలయంలో అందజేయాలి.

అర్హతలు ఇవీ

మూడు చక్రాలవాహనాల పంపిణీకి దివ్యాంగులకుగల అర్హతలను ఇప్పటికే ప్రభుత్వం నిర్ధారించింది. డిగ్రీ ఆపై ఉన్న విద్యనభ్యసించే విద్యార్థులకు, స్వయం ఉపాధి రంగంలో ఉన్నవారికి తొలి ప్రాధాన్యం ఇస్తారు. 18-45 ఏళ్ల మధ్య వయస్సు ఉండి, 70శాతం అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారు దీనికి అర్హులు అని అధికారులు చెబుతున్నారు.

నియోజకవర్గానికి పదేసి వాహనాలు

తొలి దశలో నియోజకవర్గానికి పది చొప్పున వాహనాలు అందజేసే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఏటా ఇలా మరికొందరి దివ్యాంగులకు ఈ వాహనాలు అందించేలా ఏర్పాట్లు చేస్తోంది. స్వచ్ఛంద సంస్థల ద్వారా మరికొంతమందికి వీటిని అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీంతో ప్రతి లబ్ధిదారుడికి వాహనం అందుతుందని అధికారులు చెప్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 2లక్షలమంది దివ్యాంగులు ఉన్నారు. గతంలో నియోజకవర్గానికి పదేసి చొప్పున ఇచ్చినట్టుగానే ఈసారి కూడా అందజేయనున్నారు.

త్వరలోనే వాహనాలు అందజేస్తాం

ప్రభుత్వ ఆదేశాలు అందగానే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభిస్తాం. కూటమి ప్రభుత్వం అందజేయనున్న ఈ వాహనాల కోసం అర్హులు దరఖాస్తు చేసుకోవాలి. ఈపథకాన్ని సద్వినియో గం చేసుకోవాలి. అర్హుల ఎంపిక పూర్తయ్యాక వీలైనంత త్వరలోనే వాహనాలను అందజేస్తాం.

-ఏ.వై.శ్రీనివాస్, దివ్యాంగుల సంక్షేమ శాఖ, ఏడీ, కాకినాడ జిల్లా



హిమాచల్‌ప్రదేశ్-తమిళనాడు మధ్య జరుగుతున్న పోటీ



బాల్‌కోసం పోరాడుతున్న క్రీడాకారులు

ఉల్లాసంగా...

- రెండోరోజు జాతీయ మహిళా జూనియర్ హాకీ పోటీలు

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యం లో కాకినాడ జిల్లా క్రీడామైదానంలో జరుగుతున్న 15వ జాతీయ జూనియర్ మహిళా హాకీ పోటీలు రెండోరోజు శనివారం ఉల్లాసంగా జరిగాయి. లీగ్ కమ్ నాకౌట్ దశలో జరుగుతున్న ఈ పోటీలలో గోయన్స్, దద్రానగర్ హవేలి, డామన్ డయ్యు మధ్య జరిగిన మ్యాచ్లో 4-0 స్కోర్‌తో గోయన్స్ హాకీ జట్టు, మిజోరాం, గుజరాత్ మధ్య జరిగిన మ్యాచ్లోలో మిజోరాం 9-0 స్కోర్ తోను రాజస్థాన్, తెలంగాణ మధ్య జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ 6-1 స్కోర్‌తో విజయం సాధించాయి. కేరళ, పాండుచ్చేరి మధ్య జరిగిన మ్యాచ్‌ల్లో కేరళ 4-2 స్కోర్‌తో గెలుపొందింది. హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఢిల్లీ, అరుణాచల్‌ప్రదేశ్ మధ్య జరిగిన మ్యాచ్లో ఢిల్లీ 4-2 స్కోర్‌తో గెలుపొందింది. శనివారం నిర్వహించిన మ్యాచ్‌లో సీనియర్ పీఈటీ బంగ్రారాజు క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రారంభించారు. మ్యాచ్‌లను రాష్ట్ర హాకీ సంఘ అధ్యక్షుడు బి.చాణిక్య రాజు, కార్యదర్శి హర్షవర్ధన్, సంయుక్త కార్యదర్శి వి.రవిరాజు, కోశాధికారి పి.థామస్ పీటర్, ఉపాధ్యాక్షుడు సూర్యప్రకాష్, భవాని శంకర్, సుధీర్ పోటీలను పర్యవేక్షించారు.



హోరాహోరీగా జరుగుతున్న పోటీలు

శాకాహారుల పులస

ఆగాకరకాయ కిలో రూ. 200



సామర్లకోట, ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి): ఆషాడం, శ్రావణమాసాలలో లభించే ఆగాకర కాయల కూర రుచి ఒక్కసారైనా చూడాలని పలువురు తహతహలాడుతుంటారు. వీటి ధర చూసి సామాన్యులే కాదు, ధనికులు సైతం అమ్మో అని వెనుకంజ వేస్తుండడం గమనార్హం. వీటి ధర కిలో రూ.180 నుంచి రూ.200 వరకూ పలుకుతుంది. ఏడాదిలో కేవలం రెండు నెలలు మాత్రమే పండే ఆగాకరకాయలు మార్కెట్‌లో అందరినీ ఆకర్షిస్తున్నాయి. సామర్లకోట, పెద్దాపురం మార్కెట్లకు గత రెండు రోజులుగా ఆగాకరకాయలు పెద్దనిమ్మకాయల పరిమాణంలో లభిస్తున్నాయి. సాధారణంగా ఈ పంట ఏజెన్సీ ప్రాంతాలలోనూ పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల్లోనూ విరివిగా పండుతాయని అయితే అధిక వర్షాల కారణంగా దిగుమతులు అంతంతమాత్రంగానే ఉండడంతో సహజంగానే ఆగాకరకాయలకు గిరాకీ పెరిగింది. నెలా పదిహేను రోజుల పాటు వ్యాపారులు వీటిని మార్కెట్లలో విక్రయిస్తూ లాభాలను ఆర్జిస్తుంటారు. ఆగాకరకాయలు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబయల్ గుణాలు కలిగి ఉంటాయి. వీటితో ఇన్ఫెక్షన్లు, దగ్గు, జలుబులు, చెవినొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది. కంటితోపాటు పక్షవాతం, వాపు లాంటి అనారోగ్య సమస్యలను నివారిస్తాయి. శిశువు ఎదుగుదలకు ఇది ఉపయుక్తంగా ఉంటుంది. గర్భిణీలకు మంచి ఫుడ్. కనీసం వారానికి రెండు సార్లు తింటే మంచిదని వైద్యనిపుణురాలు డాక్టర్ ప్రవీణ తెలిపారు. మరో నెలరోజులపాటు ఆగాకరకాయలు మార్కెట్లకు వస్తాయని అందుకే వీటికి ఈ ధర ఉందని మార్కెట్ వ్యాపారులు చెబుతున్నారు.



శ్రీనివాసరావును సత్కరిస్తున్న మాజీ వీసీలు ప్రసాదరాజు, మురళీకృష్ణ

ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

జేఎన్టీయూకే, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): వర్సిటీలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో లెవరేజింగ్ అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ ఫర్ కంటిన్యూస్ క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ ఇన్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ అనే అంశంపై వారం రోజులపాటు నుంచి నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ ప్రోగ్రాం శనివారం ముగిసింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న న్యూఢిల్లీలోని ఎన్ఐఈపీఏ ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో నాణ్యతను పెంచేందుకు అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ ఒక కీలక మా ర్గం అన్నారు. అధ్యాపకులు తమ బోధనా విధానాలను నిరంతరం మెరుగుపరుచుకోవడమే విద్యార్థుల అభివృద్ధికి దారితీస్తుందన్నారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిని మాజీ వీసీలు జీవీఆర్ ప్రసాద రాజు, కేవీఎస్‌జీ మురళీకృష్ణ, పద్మరాజు, వైస్ ప్రిన్సిపాల్స్ దీక్షితులు, స్వరూపారాణి, డైరెకర్లు బాలాజీ, కృష్ణప్రసాద్, విభాగాధిపతి లీలాకుమారి సత్కరించి ఎఫ్‌డీపీలో పాల్గొన్న అధ్యాపకులు ధ్రువపత్రాలను అందజేశారు.

ఐటీఐల అభివృద్ధికి నిధుల కేటాయింపు



ఏపీ, తెలంగాణ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ రీజనల్ డైరెక్టర్ శ్రీనివాసరావు

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు 2(ఆంధ్ర జ్యోతి): ఆంధ్ర రాష్ట్రానికి ఇదొక మంచి సువర్ణ అవకాశమని స్కిల్ డెవలప్‌మెంట్‌ప్రోగ్రాంపై ప్రభుత్వం కూడా ఎంతో పట్టుదలగా ముందుకు వెళుతుందని రెండేళ్ల క్రితం నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ అభివృద్ధికి రూ. 66వేల కోట్ల నిధులు కేటాయించడంతోనే ఇప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్‌పరంగా అభివృద్ధి ముందుకు వెళుతుందని ఏపీ, తెలంగాణ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ రీజనల్ కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఐటీఐలు అభివృద్ధిలో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలనకు కాకినాడ ప్రభుత్వ ఐటీఐ కు ఆయన శనివారం వచ్చారు. ఈ సందర్భంగా ఐటీఐ ప్రిన్సిపల్ ఎం.వేణుగోపాల్ వర్మ అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్లు, డిప్యూటీ ట్రైనింగ్ ఆఫీసర్లు, ట్రైనింగ్ ఆఫీసర్లుతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఐటీఐలను అభివృద్ధి చేసే క్రమంలో కేంద్ర ప్రభుత్వం రూ.66,000 కోట్లు కేటాయించినట్లు, మొదటి విడతగా తిరుపతి, వైజాగ్ ఐటీఐలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. దీని ద్వారా ఆధునిక యంత్ర పరికరాలు సమకూరుస్తున్నట్లు తెలిపారు. ఐటీఐలు ఏర్పాటుచేసి సుమారు యాభై ఏళ్లపైనే అవుతుంది. కాబట్టి పునర్నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఐటీఐల్లో 10 కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఐటీఐ పూర్తి చేసిన విద్యార్థులకు మరిన్ని ఉద్యోగావకాశాలు, అప్రెంటీస్ కల్పించడానికి పరిశ్రమతో ఓ ఎంవోయులు చేస్తున్నామన్నారు.



ఓ పోలీస్ కష్టాలు..

కాకినాడ నగరంలో వాహనం మీద వెళుతూ పోలీస్ అన్న ఓ భుజానికి తుపాకీ, మరో భుజానికి లగేజీ బ్యాగ్ తగిలించుకుని అవస్థలు పడుతూ డ్రైవింగ్ చేస్తూ వెళుతున్న దృశ్యం ఆంధ్రజ్యోతి కెమెరాకు చిక్కింది.

-ఫొటో స్టాఫ్ ఫొటో గ్రాఫర్ కాకినాడ

దెయ్యాలు ఉన్నాయని భయపెట్టినా..

క్యాంపస్‌లోనే ఉంటున్నా!

- సమస్యలు పరిష్కరిస్తూ.. వర్సిటీ అభివృద్ధికి పాటుపడుతున్నా..
- ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రసన్నశ్రీ

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

ఒకనాడు నన్నయ వర్సిటీలో ప్రతి రోజూ ఏదో ఒక గొడవ.. భోజనం బాగాలేదని.. వర్సిటీ ప్రాంగణం అపరిశుభ్రంగా ఉందని.. సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని..ఈవ్‌టీజింగ్ రకరకాల సమస్యలపై విద్యార్థులు ఆందోళనకు దిగిన సంఘటనలు అనేకం.. ఆ సమస్యలన్నింటినీ పరిష్కరించారు నన్నయ వర్సిటీ వీసీ ప్రసన్నశ్రీ.. ఈ సందర్భంగా ఆమెతో ఆంధ్రజ్యోతి చిట్‌చాట్..

విద్యార్థులు చదువుకు హితులవ్వాలి..

వీసీ: లైబ్రరీ అనేది క్యాంపస్‌కు దేవాలయం వంటిది. విద్యార్థులు నిత్యం అక్కడకు వెళ్లి చదవాలి. విద్యార్థులు పుస్తకాలకు హితులవ్వడం వల్ల వారిలో చైతన్యం వస్తుంది. వర్సిటీలో సుమారు 3000 మంది విద్యార్థులున్నారు. ఆర్ట్స్ కాలేజీ ప్రతి రోజు ఉదయం8.30 గంటల నుంచి సాయంత్రం వరకూ జరుగుతుంది. ఇక ఉదయం 8 గంటల నుంచి 1.30 గంటల వరకూ నిర్వహిస్తాం.మధ్యాహ్నం నుంచి విద్యార్థులంతా లైబ్రరీలో పుస్తకాలు చదివేటట్టు ప్రయత్నం చేస్తున్నాం. సైన్స్ కాలేజీ 9.30గంటల నుంచి 4.30గంటల వరకూ నడుస్తోంది. నన్నయ మ్యూజియం ఏర్పాటు చేయనున్నాం. ఆకర్షణీయంగా నీడ గడియారం ఏర్పాటు చేశాం.

సిబ్బంది కొరత ఉంది..

వర్సిటీలో 400మంది వరకూ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఉన్నారు.ఇంకా అవసరం ఉంది. నలుగురైదుగురు చేసే పనిని ఒకరు చేయాల్సి వస్తుంది. ఇక షిఫ్ట్ విధానంలో మార్పుతేనున్నాం. అందరూ ఒకే సమయం పాటించే యోచన చేస్తున్నాం. టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ నిర్దీత వేళలు పాటించాలి. బస్సు వచ్చే సమయానికి బయట కుర్చీ వేసుకుని కూర్చుంటున్నా.మొదట్లో ఇష్టానుసారం వచ్చేవారు కూడా ఇవాళ సమయపాలన చేస్తున్నారు. వర్సిటీ పరిధిలో 392 కాలేజీలు ఉన్నాయి.

వర్సిటీ పాలనపై రాజకీయ జోక్యం తగదు..

సిస్టమ్ బాగుండాలి. రాజకీయ సభలు కాకుండా విద్యాపరమైన అంశాలతో కూడిన మీటింగ్‌లు ఉండాలి. యూనివర్సిటీ పాలనా పరమైన అంశాల్లో రాజకీయ జోక్యం మంచిది కాదని నా ఫీలింగ్. అమ్మాయిలను వేధించిన వాళ్లను ఆన్ ది స్పాట్ పంపించేయాలి. కాని రకరకాల రాజకీయ ఒత్తిళ్ల వల్ల సిబ్బంది తప్పు చేసినా పంపలేని పరిస్థితి. అది విశ్వవిద్యాలయం బలహీనతగా మారకూడదు. పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నా. అమ్మాయిలకు అండగా ఉంటున్నా.



వర్సిటీ క్యాంపస్‌లోనే నివాసం?

వీసీ: ఇవాళ చూడండి. నేను కూడా హాస్టల్‌లోనే భోజనం చేస్తున్నా. అందరూ హ్యాపీగా ఉన్నారు. నేను వర్సిటీ క్యాంపస్‌లోని వీసీ భవనంలోనే నివసిస్తున్నా. గతంలో ఎవరూ ఉండేవారు కాదు.. నన్నూ ఉండవద్దన్నారు. దెయ్యాలు ఉన్నాయని.. పాములు వస్తాయని భయపెట్టాలని చూశారు. కానీ నేను వినలేదు. ఇక్కడే ఉండి రాత్రి వేళ్లలో కూడా హాస్టళ్ల పరిస్థితిని పరిశీలిస్తున్నా.

నాలుగు భవనాలు పూర్తిచేస్తున్నాం..?

వీసీ: 2019 వరకూ ఉన్న ప్రభుత్వంలోనే నాలుగు భవనాలు మంజూరయ్యాయి. రకరకాల కారణాలతో తర్వాత పనులు సరిగ్గా కదలలేదు. ఇటీవల పనులు వేగవంతం చేశారు. సెప్టెంబరులోపు నాలుగు భవనాలు పూర్తిచేస్తాం. వర్సిటీకి అన్ని సొంత నిధులే..ప్రభుత్వం నిధులేమీ ఇవ్వడంలేదు. వర్సిటీ ఏర్పాటుకు భూమిని సొంత నిధులతో కొన్నాం. 360 ఎకరాలతో మొదటి ప్రభుత్వం నోటిపై చేసింది.తర్వాత అది 250 ఎకరాలకు వచ్చింది. చివరకు రూ.91 ఎకరాలే ఇచ్చింది. మిగతా భూమి ఇస్తే పెద్ద వర్సిటీ అవుతుంది.

కొత్త కోర్సులను ప్రతిపాదించాం?

వీసీ: చాలా కొత్తకోర్సులు ప్రతిపాదించాం. డిప్లమో, సర్టిఫికెట్, పీజీ డిప్లమో వంటి కోర్సులు ప్రారంభించే యోచనలో ఉన్నాం. 3, 4, 6 నెలలు, ఏడాది కాలపరిమితిలో ఉండే కోర్సులను ప్రతిపాదించాం. మూడు నెలల కాల వ్యవధి అంటే సర్టిఫికెట్ కోర్సులు ఉంటాయి.

ప్రజల సహకారం కావాలి

వర్సిటీలో కొన్ని భవనాల పనులు ఆగిపోయాయి. ఎవరైనా దాతలు వచ్చి భవన నిర్మాణానికి అయ్యే ఖర్చులో సగం ఖర్చు భరిస్తే, ఆ భవనానికి వారికి ఇష్టమైన వారిపేరు పెట్టుకోవచ్చు. అందువల్ల దాతలు ముందుకు రావాలని కోరుతున్నాను. కలెక్టర్ పి.ప్రశాంతి దృష్టికి సమస్యను తీసుకెళ్లాను. గతంలో హాస్టల్, ఇతర కార్యాలయాలకు ఇక్కడి భవనాలు ఇచ్చారు. వాటిని ఖాళీ చేయిస్తున్నా.

దివాన్‌చెరువు ఫ్లైవోవర్‌కు

వర్చువల్‌గా శంకుస్థాపన

రాజమహేంద్రవరం, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో పలు జాతీయ రహదారి అభివృద్ధి పనులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శనివారం విజయవాడ నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు.దివాన్‌చెరువు ఫ్లైవోవర్‌ను గామన్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు జంక్షన్ నుంచి 3 కిలో మీటర్ల మేర రూ.327 కోట్లతో నిర్మించనున్నారు. ఇప్పటికే ఇక్కడ భూమి సేకరించడంతోపాటు, ఆక్రమణలు, ఇతర దుకాణాలు, ఇళ్లను కూడా తొలగించిన సంగతి తెలిసిందే. అలాగే రాజమండ్రి పరిధిలోని లాలాచెరువు, ఐటీసీ జంక్షన్, వేమగిరి జంక్షన్లను రూ.232 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. ఇక్కడ అండర్ పాసులు కూడా నిర్మించనున్నారు. విస్తరిస్తున్న చారిత్రిక రాజమహేంద్రవరం నగరానికి ఈ పనులు మరింత సౌకర్యాన్ని కల్పించనున్నాయి.

పుష్కరాలపై ప్లాన్ ఆఫ్ యాక్షన్ పంపండి

రైల్వే డీఆర్ఎం మోహిత్ సోనాకియా



రాజమండ్రి రైల్వే స్టేషన్‌ను పరిశీలిస్తున్న డీఆర్ఎం మోహిత్

రాజమహేంద్రవరం, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): విజయవాడ డివిజన్ రైల్వే మేనేజరు మోహిత్ సోనాకియా శుక్రవారం రాజమండ్రి, గోదావరి రైల్వే స్టేషన్లలో కలియదిరిగారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ వివిధ ప్రాంతాలను పరిశీలించారు.2027లో జరిగే పుష్కరాల నేపథ్యంలో ఆయన పర్యటన సాగింది. యాత్రికులకు సౌకర్యాలు కల్పించడానికి అవకాశం ఉన్న ఖాళీ ప్రదేశాలను చూశారు. గూడ్స్‌షెడ్, ఆర్పీఎఫ్ బ్యారెక్, ఎలక్ట్రికల్ రూంలు తదితర నిర్మాణాలను తొలగించడం, ఎఫ్ఓబీలతోసహా కొత్త నిర్మాణాలను ఎక్కడ చేయాలో సవివరంగా నివేదిక తయారు చేసి అందజేయాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. యాత్రికులు వచ్చిన వెంటనే స్టేషనులో ఎక్కడికి చేరుకోవాలో స్పష్టంగా నిర్దేశాలు ఉండాలన్నారు. అక్కడ అన్ని సదుపాయాలనూ కల్పించాల్సి ఉంటుందన్నారు. గోదావరి రైల్వేస్టేషను పరిశీలించి బ్రిడ్జి వైపు ప్లాట్‌ఫాం పొడవు పెంచడానికి ఉన్న అవకాశాలపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. భద్రతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో సమన్వయం చేసుకొని రైల్వే చేయాల్సిన ఏర్పాట్లపై వివరంగా రిపోర్టును పంపాలని ఆర్పీఎఫ్‌ని ఆదేశించారు. తొలుతగా వీఐపీ లాంజ్‌లో అధికారులతో సమావేశమై మ్యాప్‌ను పరిశీలించి.. వారితో చర్చించారు. ఈ నెల 6 లేదా 7న దక్షిణ మధ్య రైల్వే జీఎం రాజమండ్రి రానున్న సందర్భంగా రైల్వే స్టేషన్లను డీఆర్ఎం నిశితంగా పరిశీలించారు.కార్యక్రమంలో సీనియర్ డీఈఎన్ కోఆర్డినేషన్ వరుణ్‌బాబు, సీనియర్ డీఈఎన్ నార్త్ గౌతమ్, సీనియర్ డీఓఎం నరేంద్రవర్మ,సీనియర్ డీసీఎం ప్రశాంత్‌కుమార్, ఏడీఈఎన్ ముత్యాలరావు, ఎస్ఎంఆర్ రంగనాథ్, ఆర్పీఎఫ్ ఇన్స్‌పెక్టర్ రాజు పాల్గొన్నారు.

గోవిందా..హరి గోవిందా..



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి

వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

స్వామి వారి ఒక్కరోజు ఆదాయం రూ.67.67 లక్షలు

ఆత్రేయపురం, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. వేకువజామునే స్వామికి సుప్రభాతసేవ, నీరాజన మంత్రపుష్పం, ఐశ్వర్యలక్ష్మీహోమం, బాలభోగం తదితర కార్యక్రమాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అలకరించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి తిరు వీధుల్లో ఏడు ప్రదక్షిణలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తులభారాలు, కానుకలు సమర్పించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. అనం తరం రాత్రి వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ సేవల ద్వారా స్వామి వారికి ఒక్కరోజు ఆదాయం రూ.67.67 లక్షలు లభించినట్టు ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

గోల్డ్‌బాబు సందడి: వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో గోల్డ్‌బాబు సందడి చేశాడు. విజయవాడకు చెందిన వ్యాపారవేత్త మంచం శివశంకర సాయి కుమార్ ఒంటి నిండా బంగారు వస్తువులతో స్వామివారి సన్నిధికి చేరుకున్నారు. రూ.కోటి విలువైన కిలో బంగారు ఆభరణాలు ధరించి తిరువీధుల్లో వేలాది మంది భక్తుల నడుమ ప్రదక్షిణలు చేశారు. భక్తులు సైతం గోల్డ్‌బాబును చూసి ఆశ్చర్యపోయారు. స్వామి వారిని దర్శించుకుని బయటకు వస్తున్న సమయంలో అతడితో సెల్ఫీలు దిగారు.



భీమేశ్వరాలయంలో కమ్యూనికేషన్స్ డీఐజీ పూజలు

ద్రాక్షారామ, జూలై 2(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామ భీమేశ్వరాలయాన్ని శనివారం కమ్యూనికేషన్స్ డీఐజీ ఎన్ఎస్‌జే విజయలక్ష్మి సతీసమేతంగా సందర్శించారు. భీమేశ్వరస్వామి, మాణిక్యాంబ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం బేడా మండపంలో వేదపండితుల ఆశీర్వచనం అందుకున్నారు.



వినియోగదారుడు అంగీకరిస్తేనే స్మార్ట్‌మీటర్

- బలవంతంగా వేయడం లేదు
- తూర్పులో 44,646 అమర్చాం
- ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ తిలక్‌కుమార్



రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): స్మార్ట్ మీటర్లు వినియోగదారులకు బలవంతంగా వేయడంలేదని, వారు అంగీకరిస్తేనే అమర్చుతున్నామని ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ తిలక్‌కుమార్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరం సర్కిల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అడ్వాన్స్ ప్లానింగ్ సిస్టమ్ స్మార్ట్ మీటర్ ద్వారా సాధ్యమౌతుందన్నారు. పూర్వం ఎలక్ట్రోమేకానిక్ మీటర్లు ఉండేవని రీడింగ్ తీసుకుని బిల్లులు అటుపై తీసుకువచ్చి ఇచ్చేవారని, అటుపై ఎలక్ట్రానిక్ మీటర్లు వచ్చాయి. కొంతకాలం రీడింగ్ తీసుకుని బిల్లును ఇచ్చేవారని అందులోనే క్యూఆర్ కోడ్ మీటర్లు ప్రవేశించాయన్నారు. స్కాన్ చేసి కరెంట్ బిల్లును జనరేట్ చేసే విధానం వచ్చిందన్నారు. ఇప్పుడు తాజాగా వచ్చిన స్మార్ట్ మీటర్ వల్ల అడ్వాన్స్ ప్లానింగ్ చేసుకోవచ్చన్నారు. వినియోగదారుడి ఆండ్రాయిడ్ మొబైల్‌లోనే తాను వినియోగిస్తున్న విద్యుత్‌ను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చన్నారు. ప్రజలు సాంకేతికతను అంగీకరిస్తే మార్పు సాధ్యమై అభివృద్ధి సాధించవచ్చన్నారు. బిల్లు చెల్లింపులు సులభతరం అవుతుందన్నారు. ఇందులో రీచార్జిబుల్ అనేది వినియోగదారుడు ఇష్టాన్ని బట్టి ఉంటుందని కాని కచ్చితం కాదన్నారు.స్మార్ట్ మీటర్ విషయంలో ఎటువంటి అపోహాలు పెట్టుకోవద్దని చెప్పారు.జిల్లాలో ఇప్పటివరకు 44,646 స్మార్ట్ మీటర్లును అమర్చామని, ఇందులో అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ ఈఈ నక్కపల్లి సామ్యూల్, ఏ రాజశేఖర్, ఎం.రవికుమార్ పాల్గొన్నారు.

నన్నయలో 21, 22 తేదీల్లో జాతీయ సదస్సు

బ్రోచర్ ఆవిష్కరణలో వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వీసీ ప్రసన్నశ్రీ

దివాన్‌చెరువు, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 21, 22 తేదీల్లో గిరిజన ప్రాచీన విజ్ఞాన పరిరక్షణపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్టు ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను విశ్వవిద్యాలయంలో శనివారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నన్నయ వర్సిటీ విద్యాకళాశాల ఆధ్వర్యంలో ఐసీఎస్ఎస్ఆర్, ఎన్‌సీఎస్‌టీ ఆర్థిక సహకారంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. దీని ద్వారా గిరిజన ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, సంస్కృతి, ఆదివాసి సంపద, గిరిజనహక్కులు, విద్య, వైద్యం, గిరిజన మహిళల విద్యఆవశ్యకత మొదలైన అంశాలు చర్చిస్తారని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి విద్యావేత్తలు, సామాజికప్రముఖులు, గిరిజన సలహాదారులు, పరిశోధకులు పాల్గొని తమ పరిశోధనా పత్రాలను, అభిప్రాయాలను పంచుకుంటారని చెప్పారు.

కలిసిరాని శ్రావణం..

- నేలచూపులు చూస్తున్న కర్పూర అరటి
- గతేడాది కంటే దిగజారిన ధరలు
- గెల రూ.100 నుంచి రూ.350లోపే
- రైతులు లబోదిబో

రావులపాలెం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతుల ఆశలు ఆవిరి అయ్యాయి. శ్రావణంలో కూడా కర్పూర రకం అరటికి అనుకున్న ధర పలకకపోవడంతో నిరాశ చెందుతున్నారు. అంతర్ రాష్ట్ర అరటి మార్కెట్ యార్డుగా ఖ్యాతి గాంచిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని రావులపాలెం అరటి మార్కెట్ యార్డుకు నిత్యం 10 వేల నుంచి 12వేల అరటి గెలల వరకు రైతులు తీసుకొస్తుంటారు. కాగా వీటిలో 6వేల నుంచి 8 వేల గెలల వరకూ కర్పూర రకం అరటే మార్కెట్ యార్డుకు వస్తుంది. ఆషాడం మాసంలో పెళ్లిళ్లు, శుభ ముహుర్తాలు లేకపోవడంతో ధరలు పెద్దగా పలకలేదు. శ్రావణ మాసం ప్రారంభం నుంచి శుభ కార్యాలు పండుగలు పూజలు, పర్వదినాలు ఉండటంతో కర్పూర రకం అరటికి అనుకున్న ధర కంటే అధిక ధర పలుకుతుందని రైతులు ఎదురుచూశారు. ఏదోకొది మేర మాత్రమే పెరగడంతో రైతులు నిరాశ చెందుతున్నారు.


రావులపాలెం అరటి మార్కెట్ యార్డులో అమ్మకానికి సిద్ధంగా ఉన్న కర్పూర అరటిగెలలు

ప్రస్తుతం ఇలా.. గతంలో అలా...

దిగుబడి పెరగడంతో గెలలు కూడా మార్కెట్‌కు పెద్దఎత్తున తరలివస్తున్నాయి. అయితే ప్రస్తుతం కర్పూర రకం అరటి గెల రూ.100 నుంచి రూ.350 వరకూ మాత్రమే పలుకుతుంది. అధిక పెట్టుబడులు పెట్టి ఎన్నో వ్యయప్రయాసలతో సాగు చేసిన పంట చేతికి అందివచ్చిన తరుణంలో అనుకున్న ధర పలకకపోవడంతో అరటి రైతులు ఎంతో ఆవేదన చెందుతున్నారు. గతేడాది శ్రావణ మాసం ప్రారంభంలో కర్పూర రకం అరటిగెల రూ.400 నుంచి రూ.600 వరకు పలికి రైతులు లాభాల బాట పట్టేవిధంగా మార్కెట్ సాగింది. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితే కనిపించడంలేదని రైతులు దిగాలు చెందుతున్నారు.

వ్యాన్ ఢీకొని గిరిజనుడి మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

అల్లూరి జిల్లా

సీమగండి మలుపు వద్ద ఘటన

రంపచోడవరం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఐసర్ వ్యాన్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో గిరిజనుడు మృతిచెందాడు. అల్లూరి జిల్లా మారేడుమిల్లి మండలం తూరు మామిడి గ్రామానికి చెందిన మడి పోతన్నదొర, కింటుకూరు గ్రామానికి చెందిన పాలంచి బుచ్చన్నదొర ద్విచక్రవాహనంపై


మరణించిన బుచ్చన్నదొర

బంధువులను పరామర్శించేందుకు శనివారం సోకులగూడెం వచ్చారు. తిరుగు ప్రయాణంలో పెద గెద్దాడ శివారు సీమగండి మలుపు వద్ద మారేడుమిల్లి నుంచి రంపచోడవరం వైపు వస్తున్న ఐసర్ వ్యాన్ వారి ఢీకొంది. ప్రమాదంలో పాలంచి బుచ్చన్నదొర(40) అక్కడికక్కడే మృతిచెందగా మడి పోతన్నదొరకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడికి రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నందించి మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


తీవ్ర గాయాలైన మడి పోతన్నదొర

రాజమహేంద్రవరంలో అగ్నిప్రమాదం


షాపు నుంచి వస్తున్న పొగమంటలు

కాలి బూడిదైన ఫుట్‌వేర్ షాపు స్టాకు

రాజమహేంద్రవరం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని శ్యామలా టాకీస్ సమీపంలోని ఒక ఫుట్‌వేర్ షాపులో అగ్ని ప్రమాదం సంభవించింది. డీఎఫ్‌వో మార్టిన్ లూథర్ కింగ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బాలాజీ అక్వేరియం అండ్ పెట్, ఫ్యాక్టరీ ఫుట్‌వేర్ షాపుల్లో మంటలు వస్తున్నాయని శనివారం ఉదయం ఫోన్ వచ్చిందన్నారు. వెంటనే రాజమండ్రి, కొవ్వూరు నుంచి 3 ఫైరింజన్లను, సిబ్బందిని పంపించామన్నారు. శుక్రవారం అర్థరాత్రి విద్యుత్ షార్టు సర్క్యూట్ వల్ల నిప్పు రాజుకుని ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నామన్నారు. చెప్పులు, అట్టల వల్ల స్టాకు బూడిదైందని చెప్పారు. ఫైర్ సేఫ్టీ పరికరాలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించామన్నారు. ప్రాణ నష్టం జరగలేదని, ఆస్తి నష్టం అంచనా వేస్తున్నామన్నారు.

అసలేం జరిగింది..!

ఫైరింజన్లు రావడం ఆలస్యం కావడంతో ఫుట్‌వేర్ షాపు పక్కనే ఉన్న అక్వేరియం, పెట్ షాప్‌కు కూడా మంటలంటుకుని మూగజీవాలు బలై, ఫుట్‌వేర్ షాపులో స్టాకు మొత్తం కాలిపోయిందని తెలుస్తోంది. చెప్పుల దుకాణం నుంచి మంటలు వస్తున్నాయని ఓ వ్యక్తి ఉదయం 6గంటల సమయంలో దగ్గరలో ఉన్న ఇన్నీసుపేట ఫైర్ స్టేషనుకు పరుగులు పెట్టాడు. అయితే అక్కడ ఒక్క ఉద్యోగి మాత్రమే ఉన్నాను కొవ్వూరు లేదా ఆర్యాపురం నుంచి ఫైరింజను వస్తుందని చెప్పడంతో అతడు వెనుదిరిగాడు. అరగంట అయినా రాకపోవడంతో మళ్లీ వెళ్లి మరింత బతిమలాడగా, మరో పావుగంట తర్వాత ఫైరింజను ఘటనా ప్రాంతానికి చేరుకుంది. ఈలోపు ఫుట్‌వేర్‌ని అనుకొని ఉన్న షాపులోకి మంటలు వ్యాపించి పక్షులు, కుక్కలు తదితర మూగజీవాలు బూడిదైపోయా యని స్థానికులు చెప్పారు. ఇన్నీసుపేట ఫైర్ స్టేషను నుంచి ఘటనా ప్రదేశం సుమారు 500 మీటర్లు మాత్రమే ఉండడం గమనార్హం.

గంజాయితో వ్యక్తి అరెస్ట్

జగ్గంపేట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా జగ్గంపేట నుంచి కాకినాడ రోడ్డులో కాత్రావులపల్లి మెరకవీధికి చెందిన కె.లోవరాజు అలియాస్ పటేల్‌ను 4.38 కిలోల గంజాయితో శనివారం అరెస్ట్ చేశారు. కాత్రావులపల్లి ఐవోసీఎల్ పెట్రోల్ బంక్ సమీపంలో పెద్దాపురం ఎస్‌డీపీవో శ్రీహరిరాజు పర్యవేక్షణలో సీఐ వైఆర్‌కె శ్రీనివాస్, ఎస్ఐ శ్రీ రఘునందన్‌రావు నిందితుడిని అరెస్ట్ చేశారు. 4.38 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని పెద్దాపురం కోర్టులో హాజరుపర్చగా 14 రోజులు రిమాండ్ విధించగా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు.


నిందితుడిని పట్టుకున్న పోలీసులు

సత్యదేవుడి ఖజానాకు భారీ ఆదాయం

దేవస్థానంలో సెల్‌ఫోన్లు భద్రపరిచే లైసెన్స్ హక్కుకు బహిరంగ వేలం

రూ.97.32 లక్షలు చెల్లించేందుకు ముందుకొచ్చిన గుత్తేదారు

అన్నవరం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధికి విచ్చేసే భక్తులు తమ సెల్‌ఫోన్లను భద్రపరిచేందుకు శనివారం నిర్వహించిన టెండర్ కం బహిరంగ వేలం ద్వారా స్వామివారి ఖజానాకు భారీగా ఆదాయం లభించింది. ఏడాదికి రూ.97.32 లక్షలు చెల్లించేందుకు హెచ్చుపాటకు గుత్తేదారులు పోటీపడ్డారు. గతంలో ఈ లైసెన్స్ హక్కుకు రూ.39.72 లక్షలు మాత్రమే హెచ్చుపాట ఖరారయింది. ఒక్కో సెల్‌ఫోన్ భద్రపరిచేందుకు రూ.5 వసూలు చేయాలని టెండర్ షెడ్యూల్‌లో పొందుపరచగా గుత్తేదారు రూ.10 వసూలు చేసేవారు. దీనిపై గతంలో లోకాయుక్తాలో కేసు నమోదు చేయగా జరిమానా విధించారు. సింహాచలం, వాడపల్లి, ద్వారకా తిరుమల దేవస్థానాల్లో టెండర్ షెడ్యూల్ ఆధారంగా రూ.10 వసూలు చేసుకోవచ్చని ఆయా దేవస్థానాలు షెడ్యూల్ జారీచేయడంతో ఈ పర్యాయం అన్నవరం దేవస్థానంలో కూడా ఒక్కోఫోన్‌కు రూ.10 వసూలు చేసుకోవచ్చని పేర్కొనడంతో ఈ ఆదాయం లభించింది.

వేడుకగా ప్రాకారసేవ

సత్యదేవుడికి శనివారం ప్రాకారసేవ వేడుకగా జరిగింది. ఉదయం 10 గంటలకు స్వామి, అమ్మవార్లను ప్రధానాలయం నుంచి తూర్పురాజగోపురం వద్దకు మేళతాలతో తోడ్కొనివచ్చారు. అక్కడ నుంచి పండితుల మంత్రోచ్చరణలు, భక్తుల గోవిందనామస్మరణల నడుమ ముమ్మరు ప్రదక్షిణ గావించారు. అనంతరం హారతులిచ్చి ప్రధానాలయానికి తీసుకెళ్లారు.

అంతర్వేదిలో ఏపీ చీఫ్ సెక్రటరీ సతీమణి పూజలు

అంతర్వేది, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా అంతర్వేదిలో కొలువై ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ సతీమణి, కుటుంబ సభ్యులు శనివారం విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులతో మహదాశీర్వచనం జరిపించారు. స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను వారికి ఆలయ సహాయ కమిషనర్ ఎం.ప్రసాద్ అందించారు. కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వరరావు, ఆర్ఐ రామరాజు పాల్గొన్నారు.


సీఎస్ సతీమణి, కుటుంబ సభ్యులకు స్వాగతం పలుకుతున్న అర్చకులు, అధికారులు

కొడుకు.. కుట్ర!

- బీమా కోసం మానవత్వాన్ని మంటకలిపి కన్నతండ్రిపై కొడుకు హత్యాయత్నం
- ప్రాణాలతో బయటపడ్డ తండ్రి
- కటకటాల పాలైన కొడుకు


హత్య చేసేందుకు వినియోగించిన కారు


నిందితుడు హర్షవర్ధన్

బీమా సొమ్ముల కోసం మానవత్వాన్ని మంటకలిపి కన్న తండ్రినే చంపాలనుకున్నాడు కొడుకు. మోటారుసైకిల్‌పై వెళ్తున్న తండ్రిని కారుతో ఢీకొన్నాడు. పైగా గుర్తు తెలియని వాహనం ఢీకొందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసు విచారణలో ఆలస్యంగా నిజాలు బయటపడడంతో కటకటాల పాలయ్యాడు.

అమలాపురం రూరల్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): హత్యాయత్నం కేసులో విప్పర్తి హర్షవర్ధన్‌ను అమలాపురం తాలూకా పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను శనివారం అమలాపురం తాలూకా ఎస్ఐ వై.శేఖరబాబు విలేకర్లకు వివరించారు. కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం సాకుర్రుకు చెందిన విప్పర్తి వెంకటరమణ వడ్రంగి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతడి కుమారుడైన హర్షవర్ధన్ కంప్యూటర్‌లో డిప్లమో పూర్తిచేసి ఖాళీగా ఉంటున్నాడు. వైసీపీ అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ అనుంగ అనుచరుల్లో ఒకడిగా గుర్తింపు పొందాడు. ఇటీవల హర్షవర్ధన్ సోదరి వివాహం చేశాడు. ఇల్లు కూడా కట్టుకున్నాడు. అయితే అప్పులు పెరిగిపోవడంతో తండ్రి వెంకటరమణ కోరమండల్ ఫైనాన్స్‌లో రూ.13లక్షలు రుణంగా తీసుకున్నాడు. అదే సమయంలో ఇన్సూరెన్సు ప్రీమియం కింద రూ.20వేలు కట్ చేశారు. ఆ విషయాన్ని అప్పట్లోనే హర్షవర్ధన్ మదిలో పెట్టుకున్నాడు. అంతే తండ్రిని చంపేస్తే తన ఈఎంఐల బాధ ఉండదు. ఇన్సూరెన్సు వస్తుందని పక్కా పథక రచన చేశాడు.

రూ.500 కావాలని పిలిచి..

ఏప్రిల్ 21న ఓ ఇన్నోవా కారును దుర్గాప్రసాద్ అనే వ్యక్తి వద్ద అద్దెకు తీసుకున్నాడు. పేరూరు వై.జంక్షన్‌లో కారుతో వెళ్లి తండ్రి వెంకటరమణకు ఫోన్ చేసి అర్జెంటుగా రూ.500 కావాలని చెప్పాడు. కొడుకుకు ఏ అవసరం వచ్చిందోనని మోటారుసైకిల్‌పై వెంకటరమణ భట్నవిల్లి బైపాస్ రోడ్డు వద్దకు చేరుకున్నాడు. తర్వాత స్వగ్రామమైన సాకుర్రు వెళ్లేందుకు బైపాస్ రోడ్డులో వెంకటరమణ మోటారుసైకిల్‌పై బయలుదేరాడు. కామనగరువు సమీపంలో తండ్రి బైక్‌ను కారుతో వేగంగా వచ్చి హర్షవర్ధన్ ఢీకొన్నాడు. తండ్రి చనిపోయాడని భావించి డ్యామేజ్ అయిన కారును తీసుకుని రోళ్లపాలెంలోని ఖాళీ స్థలంలో వదిలేసి హర్షవర్ధన్ బయటపడ్డాడు. బైపాస్ రోడ్డులో తీవ్ర గాయాలపాలై అపస్మారక స్థితిలో ఉన్న వెంకటరమణను స్థానికులు గుర్తించారు. అతడి వద్దనున్న సెల్‌ఫోన్‌లో చివరిగా ఫోన్ మాట్లాడిన కొడుకు హర్షవర్ధన్‌కు ఫోన్ చేసి విషయం తెలిపారు. దీంతో చేసేదేదిలేక తండ్రిని కిమ్స్ ఆసుపత్రికి తరలించాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు అమలాపురం తాలూకా పోలీసులు ఏప్రిల్ 22న కేసు నమోదు చేశారు. ఎస్ఐ వై.శేఖర్‌బాబు కేసు దర్యాప్తు చేపట్టారు.

పట్టించిన కారు..

తెలుపురంగు కారు గుద్ది వెళ్లినట్టు స్థానికులు చెప్పారు. అయితే బైపాస్ రోడ్డుకు సమీపంలోనే డ్యామేజ్ అయిన కారును ఉంచిన విషయాన్ని ఆ తోట యజమాని పోలీసుల దృష్టికి తీసుకువచ్చాడు. అది కూడా తెల్లకారే కావడంతో ఆ కారే ప్రమాదానికి వినియోగించిన కారుగా భావించారు. ఇన్నోవా కార్లను రాజమహేంద్రవరంలో కంపెనీ షోరూం వద్ద మరమ్మతులు చేస్తారని గుర్తించి అక్కడికి వెళ్లారు. ప్రమాదం జరిగిన తరువాత ఇప్పటి వరకు ఎన్నికార్లకు మరమ్మతులు చేశారో రికార్డులు పరిశీలించగా 5 తెలుపురంగు కార్లను గుర్తించారు. అయితే వాటిలో నాలుగు కార్లు కేవలం సర్వీసింగ్‌కు వచ్చినట్టు గుర్తించారు. ఒక కారు మాత్రం మరమ్మతులు చేసినట్టు గుర్తించి సంబంధిత నంబరుకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకున్నారు. చెట్టును ఢీకొనడం వల్ల ముందు భాగం దెబ్బతిందని చెప్పడంతో కారు యజమాని దుర్గాప్రసాద్ కొన్ని రోజుల అనంతరం అక్కడి నుంచి కారును తీసుకువెళ్లి మరమ్మతులు చేయించుకున్నట్టు చెప్పాడు. అంతేకాకుండా హర్షవర్ధన్ సెల్‌ఫోన్ సిగ్నల్స్ ప్రమాదం జరిగిన సమయంలో అక్కడే సూచించడంతో హర్షవర్ధనే నిందితుడిగా పోలీసులు గుర్తించారు. ఈనెల 1న సాయంత్రం సాకుర్రు పీఆర్వో అయినాపురపు కృష్ణ ఎదుట హర్షవర్ధన్ లొంగిపోవడంతో పోలీసులకు ఆయన సమాచారం అందించాడు. హర్షవర్ధన్‌ను అదుపులోకి తీసుకుని హత్యాయత్నం కింద కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ శేఖర్‌బాబు తెలిపారు. అమలాపురం ఏజేఎఫ్‌సీఎం కోర్టులో హాజరుపరుచగా రిమాండ్ విధించినట్టు తెలిపారు. తండ్రిని చంపేందుకు ఉపయోగించిన ఇన్నోవా క్రిష్టా కారును సీజ్ చేశామన్నారు. కేసును చాకచక్యంగా దర్యాప్తు చేసిన రూరల్ సీఐ డి.ప్రశాంత్‌కుమార్, ఎస్ఐ శేఖర్‌బాబు, సిబ్బంది సీహెచ్ ఏసుబాబు, ఎం.నాగరాజు, కె.ఫణీంద్రకుమార్‌ను ఎస్పీ బి.కృష్ణారావు ప్రత్యేకంగా అభినందించారు. కొడుకే తనపై హత్యాయత్నానికి పాల్పడ్డాడని తెలుసుకున్న తండ్రి తల్లడిల్లి పోయాడు. పోలీసుల అదుపులో ఉన్న కొడుకుకు తండ్రే శనివారం భోజనం క్యారేజీ తీసుకురావడం చూసి అందరిక కళ్లు చెమర్చాయి.

చినశంకర్లపూడిలో ఆరు తాటాకిళ్లు దగ్ధం

- పేలిన గ్యాస్ సిలిండర్లు
- రూ.15లక్షల నష్టం
- భయభ్రాంతులకు గురైన ప్రజలు


చినశంకర్లపూడిలో దగ్ధమవుతున్న తాటాకిళ్లు

ప్రత్తిపాడు, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం చినశంకర్లపూడి గ్రామంలో శనివారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దళితవాడలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆరు తాటాకిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. రూ.15లక్షల ఆస్తినష్టం వాటిల్లింది. చినశంకర్లపూడి దళితవాడలో శనివారం వేకువజాము 1గంట సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణం గా ఓ తాటాకింటికి మంటలు అంటు కుని 5గృహాలకు వ్యాపించాయి. దీంతో గంటన్నర వ్యవధిలో కాలిబూడిదయ్యాయి. ఇళ్లల్లో ఉన్న గ్యాస్ సిలిండర్లు మంటల్లో పేలడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. మంగారావు, రాజబాబు, పి.అచ్చయ్య, పి.అప్పారావు, ఎం.నాగేశ్వరరావు, కె.సత్తిబాబుకు చెందిన తాటాకిళ్లు దగ్ధమయ్యాయి. బీరువాల్లోని దుస్తులు, బంగారు, వెండి, నగదు కాలిపోయాయి. సర్వం కోల్పోయి 6 కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. ప్రత్తిపాడు ఫైర్ సిబ్బంది కె.రాముడు, కేఎస్ఎన్ మూర్తి, వీరగణేష్, డీఎల్‌వో నాగయ్య బృందం అగ్నిమాపక శకటంతో వెళ్లి మంటలను అదుపు చేశారు. అగ్ని ప్రమాద బాధితులను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరామర్శించి ఓదార్చారు. దుస్తులు, నిత్యావసర సరుకులు, వంట సామాగ్రి, ఆర్థిక సహాయం అందజేశారు.


గ్యాస్ సిలిండర్లు పేలిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ

రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ పురస్కారాలకు దరఖాస్తులు

కాకినాడ రూరల్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని రాష్ట్ర ప్రభుత్వ, జెడ్పీ, ఎంపీ, ఎయిడెడ్, పురపాలక యాజమాన్యాలు, ఏపీ ఎంఎస్, ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్, ఏపీటీడబ్ల్యూఈఆర్‌ఈఐఎస్, ఏపీఆర్‌ఈఐఎస్, కేజీబీవీల యందు గల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో పి.రమేష్ తెలిపారు. ప్రైవేట్ తప్ప అన్ని యాజమాన్యాల్లో పనిచేస్తూ కనీసం 10ఏళ్ల బోధనానుభవం గల అన్ని కేటగిరీలకు చెందిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు deoeg.org వెబ్‌సైట్ నందు ఉంచబడిన దరఖాస్తును నియమ నిబంధనలననుసరించి అర్హత గల ఉపాధ్యాయులు పూరించి ఈనెల 12లోపు సంబంధిత తనిఖీ అధికారుల ద్వారా డీఈవో కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

పేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కోచింగ్

శ్యామ్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ శ్యామ్


చైర్మన్ శ్యామ్

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): పోలీస్ కానిస్టేబుల్స్ ఫలితాల్లో శ్యామ్ ఇనిస్టిట్యూట్ సాధించిన ఫలితాల్లో విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ శ్యామ్ విలేకర్లతో మాట్లాడుతూ దాదాపు 4 వేలమందికి పైగా విద్యార్థులు పోలీస్ కానిస్టేబుల్స్‌గా ఎంపికయ్యారని తెలిపారు. ఒకే ప్రభుత్వ నోటిఫికేషన్లో 67 శాతం పైగా ఉద్యోగాలు సాధించి రికార్డు సృష్టించారన్నారు. ఇంతమందిని గెలిపించే అవకాశం రావడం దైవం నాకిచ్చిన గొప్ప అదృష్టంగా భావిస్తున్నామన్నారు. 2001 నుంచి 2025 వరకు దాదాపుగా 30 వేల మంది విద్యార్థులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్ది శ్యామ్ ఇనిస్టిట్యూట్ ప్రభుత్వ ఉద్యోగుల మార్గసూచికగా మార్చామన్నారు. ఇప్పటి వరకు 5 సార్లు పోలీసు పరీక్షల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. పేద విద్యార్థుల కోసం తక్కువ ఫీజుతో ఆన్లైన్ కోచింగ్‌తో పాటు కాకినాడ వరకు రాలేని విద్యార్థుల కోసం దాదాపు 4 సంవత్సరాల పాటు 21 సెంటర్లలో 280 మోడల్ టెస్ట్‌లను నిర్వహించామన్నారు. పోలీస్ కోచింగ్ అంటే ఆంధ్ర ప్రజలు హైదరాబాద్ వెళ్లాలని అనుకునేవారని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో పోలీస్ కావాలంటే హైదరాబాద్ విద్యార్థి కూడా శ్యామ్ ఇనిస్టిట్యూట్‌కి వెళ్లాలనే స్థాయికి వచ్చామన్నారు. మా వద్దకు వచ్చిన ప్రతి విద్యార్థిని ప్రభుత్వ ఉద్యోగిగా మార్చడం, వారి తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టడం, దీంతో పాటు భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసే ఏ ఉద్యోగ నోటిఫికేషన్‌కు అయినా పేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన కోచింగ్ అందించడమే మా లక్ష్యం అని తెలిపారు.

సత్యదేవుడి సన్నిధిలో భాగవత సదనం బృంద సభ్యులు

అన్నవరం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధికి శనివారం ఏలూరు జిల్లాకు చెందిన సుమారు 100మంది భాగవత సదనం బృంద సభ్యులు విచ్చేసి విష్ణుసహస్ర నామపఠనం, నామసంకీర్తన, కూచిపూడి నృత్యం తదితర భక్తి బావ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు తన్మయత్వంతో వీటిని ఆస్వాదించారు. ఈవో వీర్ల సుబ్బారావు అభినందించి వారికి స్వామి వారి దర్శనం, ఇతర సౌకర్యాలను కల్పించారు.


సత్యదేవుడి సన్నిధికి చేరుకున్న భాగవత సదనం బృంద సభ్యులు

మొండి బకాయిల వసూళ్లకు చర్యలు

మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలు


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కాకినాడ అధికారులు

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు 2 (ఆంధ్ర జ్యోతి): ఆస్తి పన్ను మొండి బకాయిల్లో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ఆస్తుల పై కూడా దృష్టి సారించి మొండి బకాయిల వసూళ్లకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ ఆదేశించారు. శనివారం అమరావతి నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మున్సిపాల్టీ, కార్పొరేషన్ అధికారులతో పలు అంశాలపై ఆయన సమీక్షించా రు. ప్రధానంగా రెవెన్యూ వసూళ్లపై కీలక వ్యా ఖ్యలను సురేష్‌కుమార్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి ఆస్తి పనులు, బకాయిలకు ఇప్పటి నుంచి నోటీసులు జారీ చేసి పనులు వసూలు చేయాలని ఆదేశించారు. ఖాళీ స్థలాలకు సంబంధించి యాజమాన్యాలు ఎవరూ పన్ను కట్టేందుకు ముందుకు రాని పక్షంలో ఖాళీ స్థలంలో మున్సిపాల్టీ కార్పొరేషన్లు స్వాధ బూన బోర్డులను పెట్టిన ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుని వాటిలో సామాజిక భవనం లేక పీహెచ్‌సీలు నిర్మాణానికి వినియోగించుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కాకినాడ క్యాంప్ కార్యాలయం నుంచి కమిషనర్ భావన పాల్గొనగా నగరపాలక సంస్థ కార్యాలయంలో అదనపు కమిషనర్ కేటి సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాసరావు, మేనేజర్ సీతారాం, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, టీపీఆర్‌వో శైలజ పాల్గొన్నారు.

గోదావరి ఒడ్డున గుర్తుతెలియని మృతదేహం లభ్యం



ఎటపాక, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): అల్లూరి జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం వద్ద గోదావరి నది ఒడ్డు సమీపంలో శనివారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. వివరాలు ఇలా ఉన్నాయి. గోదావరి నదికి చేపల వేటకు వెళ్లిన కొందరు మత్స్యకారులు మృతదేహం గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి వయస్సు 48 నుంచి 55 ఏళ్ల మధ్యలో ఉంటుందని పోలీసులు తెలిపారు. గోదావరి వరదకు కొట్టుకువచ్చి దాదాపు వారం రోజుల పైనే కావచ్చని, మృతదేహం కుళ్లిపోయి దుర్వాసన వస్తోందన్నారు. మృతుడి తరపున ఎవరైనా బంధువులు ఉంటే 6304181609 సంప్రదించాలని ఎస్ఐ అప్పలరాజు కోరారు.

పాఠశాలకు రూ.50వేలు ఆర్థిక సాయం

పెద్దాపురం, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాయభూపాలపట్నం ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థి యార్లగడ్డ నరేష్ రూ.50వేలు ఆర్థిక సాయం అందించినట్లు పాఠశాల హెచ్ఎం మూర్తి తెలిపారు. హైదరాబాద్‌లో ప్రభుత్వ బ్యాంకులో మేనేజర్‌గా పనిచేస్తున్న నరేష్ పాఠశాలలో సైన్స్ పరికరాలు, విద్యార్థుల అవసరాల కోసం వినియోగించాలని కోరినట్లు తెలిపారు.

తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలి

● డీఎంహెచ్‌వో నరసింహనాయక్

జీజీహెచ్(కాకినాడ)ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి) ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా కాకినాడ, రామారావుపేట, అర్బన్ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ)లో డీఎంహెచ్‌వో డాక్టర్ జె.నరసింహనాయక్ ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మెడికల్ ఆఫీసర్‌లు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, సీహెచ్‌వోలకు తల్లిపాలు ఇవ్వడం, ముర్రిపాలు పట్టడం, అలాగే ఎర్లీ బ్రెస్ట్‌మిల్క్ (ఈబిఎం) గురించి అవగాహన కల్పించడం గోప్యత కోసం ప్రత్యేక గది ఏర్పాటు చేయడం, ఐఎంఎస్ చట్టంపై అవగాహన కల్పించడం వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, పిల్లలకు పండ్లు, బిస్కెట్‌లు పంపిణీ చేశారు. ఈనెల 7వ తేదీ వరకు జరిగే తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ కెవి సుబ్బరాజు, యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోత్స్న, డీపీహెచ్ఎన్‌వో నీలవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

ముర్రుపాలు తప్పకుండా బిడ్డకు తాగించాలి

కార్పొరేషన్(కాకినాడ): బిడ్డ పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు తప్పకుండా తాగించాలని అవి శిశువుకి రోగనిరోధక శక్తిని పెంచుతాయని ఐసీడీఎస్ పీడీ సీహెచ్ లక్ష్మి పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా శనివారం దుమ్ములపేట సెక్టార్ పరిధిలో నూకాలమ్మ మన్యం కమ్యూనిటీ హాల్‌లో సీడీపీవో జ్యోతి ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలు సమావేశం నిర్వహించారు. తల్లిపాలు పాలు ఇచ్చే గదులు ఆవశ్యకత గురించి స్కిట్ రూపంలో ప్రదర్శించి అవగాహన కల్పించారు. పీడీ లక్ష్మి మాట్లాడుతూ ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆరు నెలల నిండిన తర్వాత ఇతర ఆహార అలవాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు దయామణి, శ్రీగౌరి, ఎంఎస్‌కె, ఏఎన్ఎం, ఆశావర్కర్, అంగన్‌వాడీ వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

గొల్లప్రోలురూరల్: తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో శనివారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. బెస్ట్ మామ్, వెల్ బేబీ షో నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తల్లి పాల విశిష్టత గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో దుర్గాదేవి, సూపర్‌వైజరు మానసాదేవి, ఏఎన్ఎం లక్ష్మణకుమారి, ఎంఎస్‌కే మంగాదేవి పాల్గొన్నారు.

సర్పవరంజంక్షన్: తల్లిపాలలో సంపూర్ణ పోషకాలు ఉన్నాయని, పుట్టిన గంటలోపు తల్లిపాలు ఇవ్వడంవలన నవజాత శిశు మరణాలను నిర్మూలించవచ్చని అదాని ఫౌండేషన్ పోర్చున్ సుపోషన్ అధికారి జి.జనార్ధన్ తెలిపారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం కాకినాడ రూరల్ వలసపాకలలో ఐసీడీఎస్, అదాని ఫౌండేషన్ సుపోషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యనిరోధక శక్తి సమృద్ధిగా ఉంటాయని, తల్లిపాలు బిడ్డలకు అమృత సంజీవనిలా పనిచేస్తాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ డి.మణి తెలిపారు. అంగన్‌వాడీ టీచర్ బి.రత్నం, ఏఎన్ఎం స్వప్న, సునీత, కె చక్రపాణి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ సభలో ఎమ్మెల్యే నానాజీ



కరప సభలో రూ.6.87కోట్ల చెక్కును రైతులకు అందిస్తున్న ఎమ్మెల్యే నానాజీ, జేడీఏ విజయ్‌కుమార్

కరప, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కాకినాడరూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. కరప చంద్రన్న సమావేశ మందిరంలో శనివారం అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ వైఫల్యాలతో అన్నిరంగాల్లో వెనుకబడిన రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురావడానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు కృషిచేస్తున్నారన్నారు. వ్యవసాయరంగాన్ని బలోపేతం చేసేందుకు ఆధునిక పరిజ్ఞానాన్ని అందివ్వడంతోపాటుగా పెట్టుబడి నిధి కింద ఏటా రూ.20వేల ఆర్థికసాయం అందజేస్తుందన్నారు. కాకినాడరూరల్ నియోజకవర్గంలో 10,076 మంది రైతులకు రూ.6.87కోట్ల పెట్టుబడి సాయం అందజేయడం ముదావహమన్నారు. జిల్లా వ్యవసాయసంయుక్త సంచాలకుడు ఎన్.విజయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 1,50,475 మంది రైతులకు మొదటి విడత కింద రూ.101.95 కోట్లు జమవుతున్నట్టు తెలిపారు. కౌలురైతులకు కూడా రెండు, మూడు విడతల్లో రూ.20వేలు అందించడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఈ సందర్భంగా తెలిపారు. మాజీమంత్రి చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరుగకుండా పెట్టుబడి సాయం అందించాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలని కోరారు. అనంతరం కాకినాడరూరల్ నియోజకవర్గ రైతాంగానికి అందనున్న రూ.6.87కోట్ల చెక్కును, బ్రోచర్‌ను ఆవిష్కరించారు. పదోన్నతిపై బదిలీ అవుతున్న కరప వీపీఏ ప్రశాంత్‌కుమార్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరప డీసీ చైర్మన్ పీజీ సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ ముద్రగడ రమేష్, కూటమి నాయకులు పెంకే శ్రీనివాసబాబా, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, రంబాల వెంకటేశ్వరరావు, పెండెం బాబ్జి, బండారు మురళి, దేవు వెంకన్న, బోగిరెడ్డి కొండబాబు, నీటిసంఘం అధ్యక్షులు తుమ్మలపల్లి గోవిందరాజు, ఏడీఏ లు కె.బాబూరావు, దుర్గాలక్ష్మి, ఏవోలు ఇమ్మిడిశెట్టి సత్య, సత్యనారాయణ, ఎంపీడీవో అనుపమ, తహశీల్దార్ దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అన్నదాత సుఖీభవ పట్ల హర్షం

సర్పవరం జంక్షన్: రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ అన్నదాత సుఖీభవ పథకం కింద బ్యాంకు ఖాతాల్లో నగదు జమచేయడంపట్ల టీడీపీ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీఎమ్మెల్యే అనంతలక్ష్మి హర్షంవ్యక్తం చేశారు.

ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్న ప్రభుత్వం

పెద్దాపురం: రైతులకు హామీ ఇచ్చినట్టుగానే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం అమలుచేసి చూపిస్తూ ప్రజల విశ్వాసాన్ని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుం దని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అన్నదాత సుఖీభవ నగదు జమ కార్యక్రమంలో వారు శనివారం పాల్గొని మాట్లాడారు. సూపర్‌సిక్స్ హామీల అమలులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. పెద్దాపురం నియోజకవర్గంలో మొదటి విడత 14921 రైతుల ఖాతాల్లో రూ.10.11కోట్లు జమ చేశామన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మొయిళ్ల కృష్ణమూర్తి, క్లస్టర్ ఇన్‌చార్జి ఎలిశెట్టి నాని, నూనె రామారావు, తహశీల్దారు సీహెచ్ వెంకటలక్ష్మి, ఏడీఏ నల్లి దైవకుమార్, ఏవో కొమ్మోజు సంజయ్‌కుమార్, ఏఈవో ప్రసాద్ పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ చెక్కు అందజేత

పిఠాపురం: పిఠాపురం మండలపరిషత్ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం నియోజకవర్గ స్థాయి కార్యక్రమం శనివారం జరిగింది. ప్రధాని నరేంద్రమోదీ, సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రసంగాల అనంతరం నియోజకవర్గంలోని 23,105 మంది రైతులకు ఈ పథకం ద్వారా మంజూరైన రూ.15.67 కోట్లు నమూనా చెక్కును పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గండి కొండలరావులు అందజేశారు. కార్యక్రమంలో పాడా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్‌వీవీ సత్యనారాయణ, వ్యవసాయ శాఖ ఏడీ పి.స్వాతి, ఎంపీడీవో కర్రి స్వప్న, గోదావరి ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదాత సుఖీభవ కరపత్రాలను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప



పిఠాపురంలో అన్నదాత సుఖీభవ చెక్కులను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ, జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి

ఆర్మీ ర్యాలీకి శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ రూ.లక్ష విరాళం



కలెక్టర్‌కు చెక్కును అందజేస్తున్న శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు

కలెక్టరేట్(కాకినాడ), ఆగస్టు2(ఆంధ్రజ్యోతి):ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ, మహిళల హాకీ టోర్నమెంట్ నిర్వహణకు కాకినాడలో ఉన్న శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ లక్షరూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈ చెక్కును శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ శ్యామ్, డైరెక్టర్ శైలజా శ్యామ్‌లు కలిసి జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్‌కు శనివారం అందజేశారు. ఇటీవల విడు దలైన కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో స్టేట్‌ఫస్ట్ ర్యాంకులతోపాటు 4వేలకుపైగా పోస్టులను శ్యామ్ విద్యార్థులే సాధించడంతో కలెక్టర్ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. కాకినాడ ఆర్డీవో మల్లిబాబు పాల్గొన్నారు.

దుమ్ములపేటలో నేత్ర వైద్య శిబిరం విజయవంతం



ఉచిత కంటి వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న దృశ్యం

కాకినాడ సిటీ, ఆగస్టు 2: (ఆంధ్రజ్యోతి): కాకినాడ దుమ్ములపేటలోని విక్టరీ రివైవల్ సెంటర్‌లో శనివారం ఏర్పాటుచేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. ఈశిబిరానికి నిడదవోలుకు చెందిన రాజేశ్వరి రామకృష్ణన్ లయన్స్ నేత్ర వైద్య శాల ఆధ్వర్యం వహించగా, క్రిష్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పాస్టర్ మోసా అబ్రహం శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో అత్యాధునిక వైద్య పరికరాలతో సుమారు 150 మందికి కంటి పరీక్షలు చేసి, వారిలో 20 మందికి కంటి ఆపరేషన్ అవసరమని నిర్ధారించారు. కుట్టు, కోతలేని లేజర్ చికిత్సా విధానంలో వీరికి ఉచితంగా ఆపరేషన్‌చేసి తిరిగి ఇంటి కి పంపేవరకు తమదే బాధ్యతని డాక్టర్ శ్రావణి వెల్లడించారు. ఈ శిబిరంలో డాక్టర్‌తోపాటు వైద్య సిబ్బంది మోహన్, నవీన్ పాల్గొన్నారు.క్రిష్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోజేష్‌కుమార్, కోశాధికారి ప్రభాకర్, సంయుక్త కార్యదర్శి సలగల విజయ్‌కుమార్, పాస్టర్లు జాషువా, జార్జిబాబు, బికిరణ్‌బాబు, ఆకాను ఏసుదాసు, గిరి తదితరులు పాల్గొన్నారు.

ఇండస్ కాఫీ ఆధ్వర్యంలో ల్యాప్‌టాప్‌ల విరాళం



కలెక్టర్‌కు ల్యాప్‌టాప్‌ను అందజేస్తున్న ఇండస్ కంపెనీ ప్రతినిధులు

కలెక్టరేట్(కాకినాడ), ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఇండస్ కాఫీ ప్రైవేటు లిమిటెడ్, మాంబట్టు కంపెనీ జనరల్ మేనేజర్ జి.రమేష్ సీఎస్ఆర్ కార్యాచరణలో భాగంగా ఇండస్ తరపున 10ల్యాప్‌టాప్‌లను కలెక్టర్ షాన్‌మోహన్‌కు శనివారం అందజేశారు. ఈసందర్భంగా జనరల్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ ఇండస్ కాఫీ సంస్థ గత ఏడాది కూడా ఐదు ఆర్వో ప్లాంట్లను పిఠాపురం నియోజకవర్గంలో పీహెచ్‌సీలకు అందజేసిందన్నారు. ఈనేపథ్యంలోనే ఈ ఏడాది 10 ల్యాప్ టాప్‌లు జిల్లాలో వివిధ కార్యక్రమాలకు ఉపయోగించడానికి ఇచ్చామన్నారు. అనంతరం కలెక్టర్ షాన్‌మోహన్ మాట్లాడు తూ ఇండస్ కాఫీ ప్రైవేటు లిమిటెడ్ సేవలకు ధన్యవాదాలు తెలిపారు. వికాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వికాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

● రైతు కూలీ సంఘంచే అవగాహన సదస్సులు



అవగాహన కల్పిస్తున్న రైతు కూలీ సంఘం నాయకులు

సామర్లకోట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ప్రమాదకర స్మార్ట్ మీటర్ల ఏర్పాటు రద్దు చేయాలని, విద్యుత్ ఛార్జీల నిలువ దోపిడీ ఆపాలని రాష్ట్రవ్యాప్తంగా మండల, డివిజన్, జిల్లా కేంద్రాలలో విద్యుత్ కేంద్రాల ఎదుట జరుపనున్న నిరసన కార్యక్రమాలకు పెద్దఎత్తున తరలి రావాలని కోరుతూ ఏపీ రైతు కూలీసంఘం జిల్లా కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. సామర్లకోట అమ్మాణమ్మ నాయుడు కాలనీ, మెహెర్ కాంప్లెక్స్ తదితర ప్రాంతాలలో శనివారం ఆవగాన సదస్సులు నిర్వహించారు. జిల్లా ఏపీ రైతు కూలీసంఘ నాయకులు కర్నాకుల రామలింగేశ్వరరావు, రెడ్డి దుర్గాదేవి, ఎస్‌కె. అనుష్క, దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి



గొల్లప్రోలులో నూతనంగా ఎన్నికైన రజక సేవా సంఘం ప్రతినిధులు

గొల్లప్రోలు, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): రజకవృత్తిదారులు ఎదు ర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జలంధర్ రజక సేవా సంఘం ప్రతినిధులు తెలిపారు. గొల్లప్రోలు పట్టణ పరిధిలోని రజక వృత్తిదారుల సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మడకా సత్యనారాయణ, పాలెపు లెనిన్ సత్య లోకేశ్వరరా వు, కోశాధికారిగా అన్నవరపు గోవిందరాజు, గౌరవాధ్యక్షుడిగా కొజ్జరపు భద్రరావు, సభ్యులుగా పాలెపు తాతాజీ, కొజ్జరపు శ్రీనివాసరావు, గంధం లోవరాజు, కొజ్జరపు శ్రీనివాసరావు, వరప్రసాద్, వడ్డాది నూకరాజు, పాలెపు బుజ్జి, కుమ్మిలి ప్రసాద్‌లు ఎన్నికయ్యారు.

సర్కిల్ నిర్మాణంలో మార్పులు

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ముత్తా గోపాలకృష్ణ వారధి చీడీల పొరవైపు నా లుగు రోడ్ల కూడలిలో రోటరీ కాకినాడ సెంట్రల్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.20లక్షలతో సర్కిల్ నిర్మాణ పనులు చేపట్టారు. సర్కిల్ నిర్మాణంలో కొన్ని మార్పులు చేపట్టడంతో శనివారంరాత్రి సర్కిల్ నిర్మాణంలో మధ్యలో ఎత్తు ఎక్కువగా ఉండడంతో నాలుగు రోడ్ల కూడలిలో వాహనాదారులకు ప్రయాణం ప్రమాదకరంగా మారే అవకాశాలు ఉండడంతో నిర్మాణంలో ఎత్తు భాగాన్ని తగ్గించి ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండేందుకు వాటర్ ఫౌంటైన్ ఏర్పాటు చేసేందుకు రోటరీ క్లబ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఎస్‌జీఎఫ్ సెక్రటరీగా కొనసాగించాలని వినతి

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు 2(ఆంధ్ర జ్యోతి): కాకినాడ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీగా కొనసాగించాలని రాష్ట్రప్యాప్టో చైర్మన్ సాయి శ్రీనివాస్‌ను మాజీ రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ లంక జార్జి కోరారు. సెక్రటరీగా రెండు సంవత్సరాల పదవీకాలంలో సంవత్సర పదవీకాలం ఉన్నప్పటికీ రాష్ట్ర కమిషనర్ పదవిని రద్దు చేయడాన్ని ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ లంక జార్జి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివరం కాకినాడ విచ్చేసిన రాష్ట్ర ప్యాప్టో చైర్మన్ సాయి శ్రీనివాసులు స్థానిక రామారావు పేట ఎస్‌టీయూ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా జరిగిన అన్యాయాన్ని జార్జి వివరించారు. అనంతరం ఎస్జీఎఫ్ అసిస్టెంట్ సెక్రటరీ జి.సునీల్ కుమార్, ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మెర్తా శ్రీను, బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

గుడారాలలో నివశిస్తున్న స్థానికేతరులకు కౌన్సెలింగ్

సామర్లకోట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట పట్టణ శివారు ప్రాంతాలలో తాత్కాలిక గుడారాలు వేసుకుని గత కొంతకాలంగా సామర్లకోటలోనే నివశిస్తూ జీవనం సాగిస్తున్న స్థానికేతరులను వారి స్వగ్రామాలకు వెళ్లాల్సిందిగా సామర్లకోట పోలీసులు కౌన్సెలింగ్ చేసి మొదటి హెచ్చరికలు చేశారు. సామర్లకోట సీఐ కృష్ణభగవాన్ తదితర ఎస్ఐలు డి.రమేష్‌బాబు, పీవీఆర్.మూర్తి, అడపా గరగారావు తదితర సిబ్బంది, కాకినాడ క్యూఆర్‌టీ బృందాలు కలిసి శనివారం సాయం త్రం సామర్లకోట భీమేశ్వరస్వామి ఆలయం ఎదురుగా ఉన్న ప్రాంతంలోనూ, పాత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వెనుక మైదాన ంలోనూ, అమ్మాణమ్మ అపార్ట్‌మెంట్స్ ఎదరుగానూ బయటి ప్రాం తాల నుంచి వచ్చిన నివశిస్తున్నవారి సమాచారాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. వారివద్ద ఉన్న మోటార్‌సైకిళ్లకు చెందిన రికార్డులు, ఆధార్‌కార్డులలో ఉన్న వారి వివరాలను క్రోడీకరించి వారివద్ద ఉన్న సామగ్రిని పరిశీలించారు. వారంరోజుల్లోగా వారి స్వగ్రామాలకు వెళ్లాలని కౌన్సెలింగ్ చేశారు.

గరిష్ట వేతనం పొందేలా పనిచేయాలి

పిఠాపురంరూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మెలకువలు పాటించడం ద్వారా ఉపాధి పనుల్లో గరిష్ట వేతనం రూ.307లు పొందవచ్చునని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ బృందం అధికారులు తెలిపారు. ఉపాధి పథకం ద్వారా చేపట్టే పనులు, 100రోజుల పని, గరిష్ట వేతనం తదితర అంశాలపై పిఠాపురం మండలం కందరాడలో శనివారం అవగాహనా ర్యాలీ జరిపి సభ నిర్వహించారు. పిఠాపురం ఎంపీపీ కన్నాబత్తుల కామేశ్వరరావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి, నాయకులు గండి కొండలరావు, పిల్లా శివశంకర్, ముత్యాలరావు, సురేష్, ఏపీవో నాయుడు, డీఆర్‌పీ రాజు పాల్గొన్నారు.

ఎరువుల కొరతపై రైతుల ఆందోళన

● వ్యవసాయ శాఖ సిబ్బంది వైఖరిపై నిరసన



ఉండూరు రైతు సేవా కేంద్రం వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

సామర్లకోట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట మండలం ఉండూరు గ్రామ రైతు సేవాకేంద్రం ఎదుట రైతులు శనివారం పెద్దఎత్తున ఆందోళన చేశారు. గ్రామంలో రైతులకు అవసరమైన డీఏపీ, యూరియా ఎరువులను సకాలంలో అందించకుండా తాత్సారం చేస్తున్నారని, దీంతో పంటలు నష్టపోతామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉండూరుకు రావాల్సిన ఎరువులు జీ.మేడపాడు గ్రామంలో దిగుమతులు చేయగా తిరిగి ఆ ఎరువులను ఉండూరులోకి మార్చాలని జిల్లా వ్యవసాయ ఉన్నతాధికారులు సూచించినా సామర్లకోట అధికారులు సామర్లకోటకు చేర్చి ఇక్కడినుంచి ఉండూరులోని కొందరి రైతులకు మాత్రమే సరఫరా చేశారని రైతులు ఆరోపించారు. ఈ విషయంలో స్థానిక వ్యవసాయ సిబ్బంది బడా రైతులతో కుమ్మక్కై చిన్న రైతులకు అన్యాయం చేస్తున్నారని రైతులు తమ గోడు విలేఖరుల ఎదుట వినిపిం చారు. ఆందోళన సమాచారం పెద్దాపురం లో ఉన్న వ్యవసాయాధికారికి తెలియడం తో ఉండూరు చేరుకుని రైతులతో చర్చించారు. మరో రెండు రోజులలో డీఏపీ ఎరువులు రైతులందరికీ అందేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు తాత్కాలికంగా శాంతించారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన

● కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు



సామూహిక సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న కొండబాబు

కాకినాడసిటీ, ఆగస్టు 2: (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన అందిస్తూ ముందుకు సాగు తోందని కాకినాడసిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక 37వ డివిజన్‌లో కొండబాబు పర్యటించి కూటమి ప్రభుత్వం అమలుచే స్తున్న సంక్షేమ పథకాలను వివరించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె రహీమ్, మల్లాడి గంగాధరం, మల్లాడి లోకేష్, కొప్పాడి సత్తిరా జు, ఓలేటి సత్య, మల్లాడి లోవరాజు, బొడ్డు రాజు, మాత చిన్న, రేవు సురేష్, బొమ్మిడి నూకరాజు, లంకే మురళి, అద్దంకి మంగాదేవి, షైలా శ్రావణి పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేయడమే లక్ష్యం

● మాజీ ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం రూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మేలు చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. పిఠాపురం మండలం మంగితుర్తి గ్రామంలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పి.తిమ్మాపురం గ్రామానికి చెందిన ఇద్దరికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు సకుమళ్ల గంగాధర్, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ బర్ల అప్పారావు, కసిరెడ్డి సుబ్రహ్మణ్యం, కుంచే వెంకట్రావు, బర్ల అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఏర్పాటు



ఎంపికైన నూతన కమిటీ సభ్యులు

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు 2(ఆంధ్ర జ్యోతి): కాకినాడ శాంతినగర్ కాలనీ వెల్ఫే ర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యు ల ఎన్నికలు స్థానిక మహిళా మండలి భవనంలో శనివారం జరిగాయి. ఎన్నికల అధికారిగా గొడవర్తి సత్యమూర్తి వ్యవహరించారు. అధ్యక్షుడిగా పెద్దిరెడ్డి సతీష్, కార్యదర్శిగా సిద్దా సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షుడిగా మార్ని జానకిరామచౌదరి, కోశాధికారిగా దేగల వీరభద్రరావు, సహాయ కార్యదర్శిగా రావు సూర్యారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కొమ్మిరెడ్డి శ్రీరామ నరసింగరావు, టీఎల్ నారాయణరావు, జి.రాంబాబు, ఫైడా వెంకటనారాయణ, వి.సుబ్రహ్మణ్యం, జి.సత్యమూర్తి, ఇహెచ్ఎస్ మోహన్, జి.సత్యనారాయణ, రామచంద్రమూర్తి, పోలిశెట్టి అనిల్‌కుమార్ ఎన్నికయ్యారు.



ప్రత్యేకాలంకరణలో శృంగార వల్లభస్వామి

తొలి తిరుపతికి పోటెత్తిన భక్తులు

పెద్దాపురం, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని తొలి తిరుపతి శృంగార వల్లభస్వామి క్షేత్రానికి శనివారం సుమారు 10వేల మందికిపైగా భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రూ.2,90,701 ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు.

రేపు వికాసలో జాబ్ మేళా

కాకినాడసిటీ, ఆగస్టు 2:(ఆంధ్రజ్యోతి): ఈనెల 4న కాకినాడ వికాసలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో జేజీఆర్ హాస్పటల్‌లో పీఆర్‌వో, నర్సింగ్ హాస్పటల్ మేనేజ్‌మెంట్, వెంకి రెసిడెన్సీలో మెయింటనెన్స్ టెక్నీషియన్, కెప్టెన్, ఫ్రంట్ ఆఫీసు మేనేజర్, అసోసియేట్, స్టీవార్డ్, రాయల్ ఇన్సూరెన్స్‌లో టెలికాలర్స్, మార్కెటింగ్, ఎగ్జిక్యూటివ్, సి స్టమ్ ఆపరేటర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, ఐసాన్ ఎక్స్‌పీరియన్సెస్ కంపెనీలో టెలీసేల్స్ రిప్రజెంటేటివ్, వియాష్ లైఫ్ సైన్సెస్, జెకె ఫిన్నర్‌లో టెక్నీషియన్, ఫాక్స్ కాన్ కంపెనీలో ఆపరేటర్, హోండాయ్ మోబీస్ కంపెనీల్లో టెక్నీషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. ఈఉద్యోగాలకు ఎస్ఎస్‌సి, ఇంట ర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లమో, బీటెక్, బీఎస్సీ నర్సింగ్, ఎంబీఏ ఉత్తీర్ణులైన 35 సంవత్సరాల్లోపు అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు సోమవారం ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్ల జెరాక్స్‌లతో కాకినాడ కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయం వద్దకు హాజరుకావాలన్నారు. వివరాలకు 7799376222లో సంప్రదించాలన్నారు.

ఆర్మీ ర్యాలీకి లోహియా ఎడిబుల్ రూ.6లక్షలు విరాళం



కలెక్టర్ షాన్‌మోహన్‌కు చెక్కును ఇస్తున్న లోహియా ఎడిబుల్ ఆయిల్ ప్రతినిధులు

కలెక్టరేట్(కాకినాడ), ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఆర్మీ రిక్రూట్ మెంట్‌ర్యాలీ, హాకీ టోర్నమెంట్‌ల నిర్వహణకు లోహియా ఎడి బుల్ ఆయిల్ ప్రైవేటు లిమిటెడ్ యాజమాన్యం తరఫున పరి శ్రమ జనరల్ మేనేజర్ చీమలకొండ శంకర్‌శాస్త్రి రూ.6లక్షలు విరాళం అందజేశారు. ఈచెక్కును శనివారం కాకినాడ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చీమలకొండ శంకర్‌శాస్త్రి మాట్లాడుతూ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ, మహిళల హాకీ టోర్నమెంట్‌ల నిర్వహణకు తమ మద్దతు ఉంటుందన్నారు. ఈనేపథ్యంలో కలెక్టర్ షాన్‌మోహన్ లోహి యా ఎడిబుల్ ఆయిల్ ప్రైవేటు లిమిటెడ్ యాజమాన్యానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో లోహియా ప్రతినిధులు పాటి రమేష్‌కుమార్, చంద్రమల్ల శ్రీనివాస్, వెంకటరమణలు పాల్గొన్నారు.

ఎంపీ చొరవతో సుదీర్ఘ వివాదానికి తెర

కాకినాడ క్రైం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ, రంగరాయ వైద్య కళాశాల స్పోర్ట్స్ గ్రౌండ్‌లో 11 నెలల క్రితం ఆర్ఎంసీ గ్రౌండ్‌లో వాకింగ్ చేసుకునేందుకు వాకర్స్‌కు అనుమతులను నిరాకరిస్తూ ఆర్ఎంసీ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. దాంతో వాకర్స్ వాకర్స్ రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబును కలిసి తమ గోడు విన్నవించారు. దాంతో ఎంపీ కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి, ఆర్ఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.విష్ణువర్ధన్‌లతో చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో వాకర్స్‌కు వాకింగ్ చేసుకునేందుకు అనుమతి లభించింది. ఈనెల 10వ తేదీ నుంచి వాకర్స్‌కు ప్రత్యేక ఐడీని జారీ చేయనున్నట్లు ఎంపీ సతీష్‌బాబు తెలిపారు. ఎంపీ సతీష్‌బాబు కలెక్టర్, ఆర్ఎంసీ ప్రిన్సిపాల్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పారిశుధ్య పనుల పరిశీలన

తునిరూరల్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): స్థానిక 23వ వార్డులో శానిటేషన్ పనులను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ నార్ల భువన రత్నాజీ పరిశీలించారు. నూతనంగా మంజూరైన కల్వర్టు, డ్రైనేజీలు పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. పార్కు అభివృద్ధి కోసం నివేదిక తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కర్రి శ్రీదేవి, నాయకులు అడారి అచ్చిరాజు, రాపేటి పద్మ, డీఈ చల్లకొండ సతీష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • రాజవొమ్మంగి • అడ్డతీగల • వై రామవరం • గంగవరం • దేవీపట్నం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

'గిరి' రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి : ఎమ్మెల్యే


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీషదేవి

రంపచోడవరం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాయని ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అన్నారు. శనివారం పందిరిమామిడి కృషీ విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కార్యక్రమానికి ఆమెతో పాటు ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకంలో ప్రతి రైతుకు సంవత్సరంలో రూ.20 వేలు సాయం అందిస్తోందన్నారు. 11 మండలాల్లో మొత్తం 40,057 మంది రైతులకు గాను రూ.28 కోట్ల మూడు లక్షల 59వేల వారి ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. ఐటీడీఏ పీవో మాట్లాడుతూ గిరిజన రైతులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సీహెచ్ శ్రీనివాస్ యాదవ్, ముది నారాయణస్వామి, మాజీ శాసనసభ్యుడు చిన్నం బాబురమేష్, ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరక్టర్ కె.సావిత్రి, పీహెచ్‌వో దేవదానం, జె.శశిబిందు, శాస్త్రవేత్తలు వెంగయ్య, రాజేంద్ర ప్రసాద్, స్థానిక నేతలు అడబాల బాపిరాజు, వై.నిరంజనీ దేవి, పండా చెల్లన్నదొర, ఇ.జ్యోత్స్న, కారు లక్ష్మి, అనంతమోహన్, వెంకన్న బాబు, మండల వ్యవసాయాధికారులు కె.లక్ష్మణ్, విశ్వనాథ్, సుజాత, శ్రీని వాస్, చక్రధర్, ప్రకృతి వ్యవసాయం శ్రీనివాస్, సత్యదేవి, తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అన్నదాత సుఖీభవ పథకం వల్ల రైతులకు ఆర్థికంగా ఎంతగానో దోహదపడుతుందని అడ్డతీగల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బూర్లె హరిబాబు అన్నారు. స్థానిక సొసైటీ కార్యాలయం ఆవరణ పథకం ప్రారంభోత్సవాన్ని టీవీలో వీక్షించారు. మండల రైతులు, టీడీపీ నేతలు యడ్ల శ్రీనివాస్, సత్యవతి, గొల్లబాబు, జనసేన నేతలు జయరామ్, సాయి, ప్రసాద్ వెంకన్న,అప్పాజీ పాల్గొన్నారు.


చెక్కులు పంపిణీ చేస్తున్న ఐటీడీఏ పీవో అపూర్వ భరత్

చింతూరు: అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద చింతూరు డివిజనులోని 7,832 మంది రైతులకు గాను రూ. 5,48,24,000 నిదులు విడుదలయ్యాయి. ఆయా సొమ్ములు రైతుల ఖాతాల్లో శనివారం నేరుగా జమ అయినట్టు ఐటీడీఏ పీవో అపూర్వభరత్ పేర్కొన్నారు. ఏపీవో జగన్నాథరావు, ఎంపీడీఓ శ్రీనివాస్‌దొర, ఎంఈవో రత్నప్రభ, ఏఎస్‌వో హరికృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి పాల్గొన్నారు.

ఎటపాక: చోడవరంలో శనివారం రైతులకు అన్నధాత సుఖీభవ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలో 3,020 మంది రైతులకు గాను రూ. 2 కోట్ల 11 లక్షల 40 వేల నగదు వారి ఖాతాల్లో జమ అయినట్టు వ్యవసా యశాఖ ఏవో రమేష్ తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కిలారు వెంకటేశ్వరరావు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, తెలుగు యువత నలజాల శ్రీకాంత్, వైఎస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, అరకు పార్లమెంటరీ కార్యదర్శి ముబ్బా శ్రీనివాస్, పాటి చలపతి, బాచినేని మల్లేశ్వరరావు, ఏలూరి వెంకన్న, కణితిమధు, తదితరులు పాల్గొన్నారు.

'పోలవరం ప్రాజెక్టుతో సర్వం కోల్పోయాం'

దేవీపట్నం, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): పి.గొందూరుకు చెందిన గ్రామస్థులు పోలవరం ప్రాజెక్టుతో సర్వం కోల్పోయామని, తమను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వారంతా మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు వల్ల నష్టపోయిన నిర్వాసితులకు సగం మాత్రమే పరిహారం ఇచ్చారన్నారు. కొంతమందికి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వలేదన్నారు. 2014లో రూ.2.50 లక్షలు జమ చేశారని, ఇన్ని సంవత్సరాలు గడిచినా మిగిలిన సొమ్ము విడుదల చేయలేదన్నారు. దీనిపై పీడీ, సబ్ కలెక్టర్ కార్యాలయానికి పలుమార్లు వెళ్లినా ఫలితం దక్కలేదన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

తాత్కాలికంగా గండిపోశమ్మవారి దర్శనం నిలిపివేత

దేవీపట్నం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గొందూరులో వేంచేసియున్న గండి పోశమ్మ వారి ఆలయం దర్శనం నిలిపివేశారు. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే అమ్మవారి ఆలయం, పరిసర ప్రాంతాల్లోనూ వరద నీరు నిండి ఉందన్నారు. తిరిగి దర్శనాలు తేదీ ప్రకటించే వరకు భక్తులు ఎవరూ ఆలయ పరిసరాలకు రావద్దని సూచించారు. అలాగే గోదావరి నది ఒడ్డుకు వెళ్లరాదన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ఎటపాక, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ప్రతి ఆదివాసీ యువతకు ఆదివాసీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న నవోత్సవాల్లో భాగంగా శనివారం ఎటపాకలోని బాలికల ప్రాథమికోన్నత ఆశ్రమ పాఠశాలతోపాటు వైటీసీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఆదివాసీ దినోత్సవ ఆవశ్యకతపై సదస్సు నిర్వహించారు.

కానిస్టేబుళ్లుగా అన్నదమ్ముల ఎంపిక

వీఆర్‌పురం, అగస్టు 2 (ఆంధ్రజ్యోతి) మండలంలోని శ్రీరామగిరి పంచాయతీ చొక్కనపల్లికి చెందిన గిరిజన కుటుంబంలోని అన్నదమ్ములైన పులి ప్రకాష్, పులి ప్రశాంత్ కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. ఒకరికి సివిల్, మరొకరికి ఏపీఎస్పీ వచ్చింది. అలాగే రాజుపేటకి చెందిన ముంజపు మైథిలి కుమారి, రామవరం గ్రామానికి చెందిన కవిత, వీఆర్‌పురం బీసీ కాలనీకి చెందిన గడ్డం ప్రమీల కూడా కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. వారిని ఆయా గ్రామాలకు చెందిన యువత, తదితరులు అభినందించారు.

గంజాయి కేసులో నిందితులకు కౌన్సెలింగ్

చింతూరు, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గంజాయి స్మగ్లర్లకు ఎటువంటి సహాయ సహకారాలు అందించినా అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని చింతూరు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా హెచ్చరించారు. శనివారం చింతూరు సబ్ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో గంజాయి కేసుల నిందితులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రతి నిందితుడి కదలికలపై నిఘా ఉంచామన్నారు. రెండో పర్యాయం గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతూ చిక్కిన పక్షంలో వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం మేరకు కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. చెడు వ్యవహారాలకు పాల్పడకుండా కుటుంబాలతో హాయిగా కలిసి జీవిస్తూ సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఏఎస్పీ నిందితులకు సూచించారు. కార్యక్రమంలో చింతూరు సీఐ గోపాలకృష్ణ, ఎటపాక సీఐ కన్నపరాజు, డొంకరాయి ఎస్ఐ శివకుమార్, చింతూరు ఎస్ఐ రమేష్, మోతుగూడెం ఎస్ఐ సాధిక్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి ఏర్పాట్లు

వీఆర్‌పురం, అగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఈనెల 9వ తేదీన జరగబోయే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రేఖపల్లిలో నాయకపోడు సంఘం నాయకులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏఎస్ఆర్ జిల్లా నాయకపోడు సేవా సంఘం ఆధ్వర్యంలో జెండా దిమ్మను నిర్మిస్తున్నారు. కార్యక్రమంలో రేఖపల్లి నాయకపోడు సంఘం నాయకులు పాల్గొన్నారు.

ధర్మతాళ్లగూడెంలో వాహనాల తనిఖీ

వీఆర్‌పురం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ధర్మతాళ్లగూడెంలో వీఆర్‌పురం ఎస్ఐ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన అన్నిపత్రాలు, డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఓపెన్ డ్రికింగ్ డ్రైవ్‌ను కండక్ట్ చేస్తున్నామని చెప్పారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

రైతుల సంతోషమే ప్రభుత్వ ధ్యేయం




తునిలో అన్నదాతసుఖీభవ - పీఎం కిసాన్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే దివ్య, జగ్గంపేట: అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ చెక్కును విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు: రూ.21.32కోట్లు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

- ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ
- అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ చెక్కుల అందజేత

ప్రత్తిపాడు, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): రైతులు సంతోషంగా వ్యవసాయ చేయాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా చెప్పారు. ప్రత్తిపాడు పాత తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో శనివారం నియోజకవర్గంలోని 31,634మంది రైతులకు రూ.21.32కోట్ల చెక్కును ఎమ్మెల్యే విడుదల చేశారు. ప్రత్తిపాడు మండల వ్యవసాయాధికారి జోకా అమృత ఆధ్వర్యంలో జరిగిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం చెక్కుల పంపిణీ సభకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ప్రత్తిపాడులో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో రైతులు, కూటమి నాయకులు ధాన్యాభిషేకం నిర్వహించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రైతుల కోసం ఎన్నో పథకాలు, ఆలోచనలు చేస్తున్నారని చెప్పారు. రైతులకు సబ్సిడీ ధరలపై విత్తనాలు పంపిణీ చేశారు. సమావేశంలో మాజీ ఎంపీపీలు ఇతంశెట్టిభాస్కరబాబు, సత్యంశెట్టి సీతారాం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బద్ది మణి రామారావు, బీజేపీ కన్వీనర్ సింగిలిదేవ్ సత్తిరాజు, జగ్గంపేట ఏడీఏ గరిమెళ్ల శ్రీనివాస్, ఏవో అమృత, టీడీపీ సీనియర్ నాయకులు కొమ్ముల కన్నబాబు, యాళ్ల జగదీష్, అమరాది వెంకట్రావు, బొల్లు కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

కోటనందూరు, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్నిగ్రామాల్లో అన్నదాత సుఖీభవ కార్యక్రమాలు జరిగాయి. ఎస్ఆర్‌పేటలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి టీడీపీ నేత గాడి రాజుబాబు పాలా భిషేకం చేశారు. టీడీపీ మండలాధ్యక్షుడు పోతలసూరిబాబు, పెంటకోట భాస్కరసత్యనారాయణ, డిచిరీంజీవిరాజు, మార్కెట్ కమిటీచైర్మెన్ అంకంరెడ్డి రమేష్, మాతిరెడ్డి బాస్కర్‌రావు, వెలగా వెంకటకృష్ణారావు పాల్గొన్నారు.

రైతు ఆనందంతోనే రాష్ట్రం సుభిక్షం

తుని రూరల్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): రైతు ఆనందంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షం అవుతుందని తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. అన్నదాత సుఖీభవ మొదటి విడత సాయం పంపిణీ కార్యక్రమం శనివారం తుని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు రైతులతో కలిసి ధాన్యాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలో 27వేల మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకంలో సాయం అందిస్తున్నామని చెప్పారు. రూ.18.66కోట్లు రైతుల ఖాతాలకు జమ అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత యనమల రాజేష్, మండలాధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి, ఎంపీపీ బొప్పన రాము, మున్సిపల్ చైర్‌పర్సన్ నార్ల భువన సుందరి, మున్సిపల్ మాజీ చైర్మన్ యినుగంటి సత్యానారాయణ, మోతుకూరి వెంకటేష్, కుసుమంచి శోభారాణి, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గంట్ల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు

జగ్గంపేట, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు అందించేందుకు రైతు సేవా కేంద్రాల్లో యూరియాతో సహా అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగ్గంపేట నియోజకవర్గానికి సంబంధించి అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మండల వ్యవసాయ శాఖాధికారి ఎస్.నరసింహ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై రైతులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి ధాన్యాభిషేకం నిర్వహించారు. 30,820మంది రైతులకు రూ.20.81కోట్లు చెక్కు అందజేశారు. ఎస్వీఎస్ అప్పలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ కడప భరత్, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, మారిశెట్టి భద్రం, సొసైటీ చైర్మన్లు బుర్రి సత్తిబాబు, ఉప్పలపాటి బుల్లెబ్బు, కిర్లంపూడి, గండేపల్లి, గోకవరం మండల వ్యవసాయాధికారులు ఎస్.సుధామాధురి, ఆర్.శ్రీరామ్, పి.రాజేశ్వరి తదితరులుపాల్గొన్నారు.

రూ.4.98కోట్ల నగదు జమ

గండేపల్లి, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): గండేపల్లిలో ఏవో రెడ్ల శ్రీరామ్ అధ్యక్షతన అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాన్ని శనివారం ప్రారంభించారు. ఏవో మాట్లాడుతూ మండలంలో 7,117మంది రైతుల ఖాతాల్లో రూ.4.98కోట్లు నగదు జమ అయిందన్నారు. ముఖ్యఅతిథిగా టీడీపీ మండలాధ్యక్షుడు పోతుల మోహనరావు హాజరై రైతులకు రాయితీపై కందులు, మినుములు, రాగులు పంపిణీ చేశారు.తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కె.చంద్రరావు, నాయకులు పాల్గొన్నారు.

తల్లి పాలు బిడ్డకు అమృతం



ఏలేశ్వరం, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): తల్లిపాలు బిడ్డకు అమృతం వంటివని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కె.సూర్యకుమారి తెలిపారు. పట్టణంలో అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భి ణులు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీ చేపట్టారు. అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సమాంతరంగా అభివృద్ధి, సంక్షేమం


కొత్త పెన్షన్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ

జగ్గంపేట, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ భరోసా కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఏవీఎస్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై 226మందికి నూతన పింఛన్లను అందజేశారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా కూటమి ప్రభుత్వం అందిస్తుం దన్నారు. ఎస్వీఎస్ అప్పలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, ఎంపీపీ నాగబాబు, మారిశెట్టి భద్రం, జగ్గంపేట, రాజ పూడి సొసైటీ చైర్మన్లు బుర్రి సత్తిబాబు, ఉప్పల పాటి బుల్లబ్బ, దేవరపల్లి మూర్తి, అడబాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


తుమ్మల బాబును సన్మానిస్తున్న కోటనందూరు నాయకులు

డీసీసీబీ చైర్మన్‌ను కలిసిన టీడీపీ నేతలు

కోటనందూరు, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడలో డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబును టీడీపీ మండల నాయకుడు గాడి రాజుబాబు ఆధ్వర్యంలో శనివారం కలిసి అభినందించారు. ఈనెల 5న కోటనందూరులో కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ వి.నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారానికి రావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో తుని మార్కెట్ కమిటీ చైర్మన్ అంకంరెడ్డి రమేష్, మాజీ ఎంపీపీ డి.చిరంజీవిరాజు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ నాయకురాలు

మధ్యాహ్న భోజన కార్మికుల కమిటీ ఎన్నిక

ప్రతిపాడు, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఏపీ మధ్యాహ్న భోజన పథక కార్మికుల యూనియన్ జనరల్ బాడీ మండల సమావేశం శనివారం ఎంఈవో ఆఫీస్ ప్రాంగణంలో ప్రకృతి వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా సీఐటీయూ మండల కార్యదర్శి రొంగల ఈశ్వరరావు హాజరయ్యారు. డిసెంబరు 31 నుంచి జనవరి 4 వరకు విశాఖలో జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులంతా నూతన కమిటీ 11 మందితో ఎన్నికైంది. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా పకృతి వరలక్ష్మి, ఈగల అనంతలక్ష్మి ఉపాధ్యక్షురాలిగా, దాక్షరపు సత్యవతి, సహాయ కార్యదర్శిగా మంగా లక్ష్మి, కమిటీ సభ్యులుగా బి.సీతాలక్ష్మి, ఎం.మహాలక్ష్మి, ఎం.అమ్మాజీ, ఎ.ద్రౌపతి, రమణమ్మ, కాంతం, జి.లక్ష్మి ఎన్నికయ్యారు.


ఏరియా ఆస్పత్రి సమీపంలో చెత్తకుప్పను తగలబెడుతున్న దృశ్యం

తగలబెడుతున్నా పట్టించుకోరా?

తుని రూరల్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ అధికారుల అలసత్వంతో తుని పట్టణ వాసులకు కష్టాలు తప్పడంలేదు. చెత్తను సేకరించి డంపింగ్ యార్డులకు తరలించాల్సింది పోయి పట్టణ ప్రధాన కూడళ్లలో మున్సిపల్ సిబ్బంది చెత్త తగలబెట్టడంతో రహదారులు పొగమయమవుతున్నాయి. ఇప్పటికైనా ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ చెత్తను తగలబెట్టకుండా డంపింగ్ యార్డులకు తరలించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే నెహ్రూ

నూతన పింఛన్ల పంపిణీ

కిర్లంపూడి, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోట రవి అధ్యక్షతన ఎంపీడీవో బి.హరికృష్ణ ఆధ్వర్యంలో నూతన పింఛన్ల పంపిణీ నిర్వహించారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై 191 మంది లబ్ధిదారులకు నూతన పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏలేరు చైర్మన్ బస్వా వీరబాబు, ఏఎంసీ చైర్మన్ అడపా భరత్, సొసైటీల చైర్మన్లు తోట గాంధీ, కుర్ల చిన బాబు, సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు, వీరంరెడ్డి కాశీబాబు, టి.కుమార్, జ్యోతుల రాంబాబు, నాయకులు అల్లు శివరామకృష్ణ, కాళ్ల వెంకటేష్, అళ్ల నానాజీ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జ్యోతులను కలిసిన రామోజీ

జగ్గంపేట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక రావులమ్మనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన రామోజీ నాగ వెంకట కామాచారి శనివారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కలిశారు. ఈ పదవి రావడానికి కృషి చేసిన నెహ్రూను సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

బాలికల హాస్టల్‌ను సందర్శించిన జడ్జి గోపీనాథ్

ప్రతిపాడు, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడులో బాలికల వసతిగృహాన్ని శనివారం స్థానిక జడ్జి ఎల్.గోపీనాథ్ సందర్శించారు. వసతిగృహంలో బాలికలకు కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం, అల్పాహారం తదితర సౌకర్యాలు అందుతున్న తీరుపై బాలికలను ఆరా తీశారు. స్థానిక సబ్ జైలు కూడా సందర్శించి ఖైదీలకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఆయన వెంట లాయర్ మధుబాబు తదితరులు ఉన్నారు.

నూతన రేషన్‌షాపు ప్రారంభం

కిర్లంపూడి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శృంగరాయునిపాలెంలో శనివారం నూతన రేషన్ షాపును డీలర్ పసల వెంకట లక్ష్మి రాంబాబు ఆధ్వర్యంలో మాజీ జడ్పీటీసీ, భూపాలపట్నం సర్పంచ్ వీరంరెడ్డి కాశీబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందజేశారు. కార్యక్రమంలో అల్లుమళ్ల వెంకటేశ్వరరావు, కరణం బూరయ్య, కాసా సంతోష్, నామసాని తాను, గొడే బాల తదితరులు ఉన్నారు.

ఆహారంలో మార్పులతో రుగ్మతలు దూరం



విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

తునిరూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఆహారపు అలవాట్ల మార్పుతో రుగత్మలు దూరమవుతాయని ప్రసూతి, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ కె.మాధవిలత అన్నారు. తునిలో శనివారం క్షత్రియ సేవా సమితి, స్పేసెస్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో మాధవిలత మాట్లా డుతూ ఒత్తిడి, సమస్యలను అధిగమించేందుకు మెరుగైన జీవనశైలి అవసరమని తెలిపారు. మిల్లెట్ పాకశాస్త్ర నిపుణులు రాం బాబు, ఏపీ రాష్ట్ర జీవవైవిధ్య మండలి కోఆర్డినేటర్ డాక్టర్ ముత్తా వెంకటరమణ మాట్లాడారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు మోడల్ ప్రెజెంటేషన్‌లో ప్రతిభ కనబరిచిన వారికి శ్రీప్రకాష్ విద్యా సంస్థల అధినేత సీహెచ్ వికె.నరసింహారావు, మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్‌బాబు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయప్రకాష్, కళాశాల కమిటీ చైర్మన్, క్షత్రియ సేవా సమితి సెక్రటరీ దంతులూరి వెంకటరాజు, సభ్యులు ఎస్ఆర్‌వీవీ శ్రీని వాసరావు, పృథ్వీరాజు, రాజబాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి, స్పేసెస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామ కృష్ణారెడ్డి, శేషకుమారి పాల్గొన్నారు.

ఐదో రోజుకు రిలే నిరాహార దీక్షలు


ఇ.గోకవరంలో ఐదో రోజు దీక్షలో పాల్గొన్న రైతులు

ప్రతిపాడు, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇ.గోకవరంలో తనకు, తన పంటకు నష్ట చేకూర్చిన వ్యక్తిపై చర్యలు తీసు కుని తనకు న్యాయం చేయాలంటూ బాధిత రైతు సత్తివినోద్ కుమార్‌రెడ్డి చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం అయిదవ రోజుకు చేరుకుంది. భూమిని సాగు చేయకుండా కొంత మంది తరచూ అడ్డుపడుతూ తనపై కూడా దాడికి పాల్పడుతున్నారని, ఇప్పటికైనా ప్రత్తిపాడు పోలీసులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

తల్లిపాల వారోత్సవాలు

ప్రత్తిపాడు, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గజ్జినపూడి, శరభవరం, చినశంకర్లపూడి గ్రామాల్లో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. సీడీపీవో పద్మావతి సమావేశం నిర్వహించారు. హైస్కూల్ హెచ్ఎం విశాలక్ష్మి, సూపర్‌వైజర్ మంగ రత్నం, అంజలి, గంగాభవాని, పద్మ, హేమలత, నాగసత్య, అప్పలనర్స, పార్వతి, లోవలక్ష్మి పాల్గొన్నారు.

తుమ్మలపల్లి పరామర్శ

జగ్గంపేట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): జగ్గంపేటకి చెందిన జనసేన నాయకుడు రాజనాల శ్రీను అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో జగ్గంపేట జనసేన ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ శనివారం పరామర్శించారు. కార్యక్రమంలో మాధారపు వీరబాబు, అరినే రాజేష్, కోలమూరు వీరభద్ర, కాయల మణికంఠ, పాలెం బాబీ ఉన్నారు

కానిస్టేబుళ్లుగా ఎంపిక


కర్రి సుధాకర్


చిత్రా చంద్రిక

రౌతులపూడి, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): లచ్చిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన కర్రి సుధాకర్ ఏపీఎస్పీ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. తల్లిదండ్రులు మృతి చెందినప్పటికీ అన్న, కుటుంబసభ్యుల ప్రోత్సాహంతో ఉద్యోగం సాధించానని, సేవే లక్ష్యంగా పనిచేస్తానని సుధాకర్ తెలిపాడు. ఇదే గ్రామానికి చెందిన చిత్రా చంద్రిక సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికైంది.

ముద్రగడ కోసం ప్రార్థనలు

రౌతులపూడి, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం కోసం రౌతులపూడిలో వైసీపీ నాయకుడు వాసిరెడ్డి జేమీలు ఆధ్వర్యంలో శ్రీఉమారామలింగేశ్వర ఆలయం, మదినా మసీద్, చర్చిల్లో ప్రార్థనలు చేశారు. జడ్పీటీసీ గొల్లు చినదివాణం, వైస్ ఎంపీపీ సూరెడ్డి సాయి, సర్పంచ్‌లు సింగంపల్లి చిట్టిబాబు, సైపురెడ్డి రమణ, సర్పం శ్రీను, వాసిరెడ్డి బాస్కర్ బాబు, రాయి ప్రసాద్, గొల్లు రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


నూతనంగా మంజూరైన పింఛన్ అందిస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ

గండేపల్లి, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యేముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండలంలో మంజూరైన 168 కొత్త పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోర్పు లచ్చయ్యదొర, టీడీపీ మండలాధ్యక్షుడు పోతుల మోహనరావు, ఎంపీడీవో కె.చంద్రరావు, జాస్తి వసంత్, కందుల చిట్టిబాబు, సొసైటీ చైర్మన్లు దిడ్డి చినశ్రీను, కంటిపూడి సత్యానారాయణ, కందుల కొండయ్యచౌదరి, బొల్లం రెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తొలి తిరుపతికి పోటెత్తిన భక్తులు

పెద్దాపురం, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మండలంలో ని తొలి తిరుపతి శృంగార వల్లభస్వామి క్షేత్రానికి శనివారం సుమారు 10వేల మందికిపైగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. రూ.2,90,701 ఆదాయం వచ్చింది.